

# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

GST No.37ACDFM5465G1Z1

RNI-APTEL/2012/46499

No: KNL/3`78(D)/2026`2028


నేడు బండి ఆత్మకూరుకు ఎమ్మెల్యే బుడ్డా




Published From : KURNOOL circulated at Nandyal,Srikakulam,VishakaPatanam,Vijayanagaram,East Godavari ,West Godavari, Krishna, Guntur,Prakasam, Nellore,Chittoor, Kurnool,Kadapa,Anantapuram, Hyderabad

ఎడిటర్ : ఎం. మహేష్ యాదవ్ సంపుటి -14 సంచిక - 250 పేజీలు - 08 వెల - 05/-

శనివారం 05-09-2026


# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి



- అధికారులకు సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు
- కొడంగల్ నియోజకవర్గంలో క్ష్?త్ర స్థాయిలో పరిశీలన
- ?ఎడ్యుకేషన్ హబ్‌లో పనుల తనిఖీ
- మద్దూరులో డిగ్రీ కళాశాల పనుల పరిశీలన
- హకీంపేట ఎడ్యుకేషన్ హబ్‌లో పనులను త్వరగా పూర్తి చేయాలి
- నారాయణపేట, మక్తల్, కొడంగల్ ఎత్తిపోతలపై చొరవ తీసుకోవాలని సూచన
- కొడంగల్ నియోజకవర్గంలో ?సీఎం రేవంత్‌రెడ్డి



వికారాబాద్ జిల్లా కొడంగల్ నియోజక వర్గంలో శుక్రవారం సీఎం రేవంత్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను పర్యవేక్షించారు. సమీక్షించారు. హకీంపేట ఎడ్యుకేషన్ హబ్‌లో పనులను వచ్చే విద్యా సంవత్సరం నాటికి పూర్తి చేయాలని అధికారులను ముఖ్యమంత్రి ఆదేశించారు. నారాయణపేట, మక్తల్, కొడంగల్ ఎత్తిపోతల పనులపై కూడా ప్రత్యేక చొరవ తీసుకోవాలన్నారు. ఆ ప్రాజెక్టుకు సరిపడా నిధులు కేటాయి స్తామని స్పష్టం చేశారు. రెండు రోజుల పర్యటనలో భాగంగా సీఎం రేవంత్‌రెడ్డి ముందుగా నారాయణపేట జిల్లా మద్దూరుకు వెళ్లి... ఆ తర్వాత దౌల్తాబాద్ మండలం, దుద్యాల మండలంలోని హకీంపేట ఎడ్యుకేషన్ హబ్ కు చేరుకున్నారు. ముఖ్యమంత్రికి జిల్లా కలెక్టర్ దీపక్ తివారి పుష్పగుచ్ఛం అందించి, స్వాగతం పలికారు. రాష్ట్రంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హకీంపేట్ ఎడ్యుకేషన్ హబ్ పనుల పురోగతిని సీఎం పరిశీలించారు. వివిధ విద్యా సంస్థల భవన సముదాయాల నిర్మాణాలను క్షేత్రస్థాయిలో ఒక్కొక్కటిగా పరిశీలిస్తూ..

మిగతాది 2లో

# కోటి ఇళ్లను దాటిన 'ఇంటింటికీ తెలుగుదేశం

- 40 రోజుల్లో కోటి ఇళ్ల సందర్శన
- రాష్ట్రవ్యాప్తంగా 73.6 శాతం ఇళ్లకు చేరువ
- 175 నియోజకవర్గాల్లో కొనసాగుతున్న కార్యక్రమం
- ఒకే రోజులో 3.51 లక్షల ఇళ్ల సందర్శన
- 82 శాతం ఇళ్లకు డిజిటల్ ధ్రువీకరణ



అమరావతి, సెప్టెంబరు 4 ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం 40వ రోజు నాటికి రాష్ట్రవ్యాప్తంగా కోటి ఇళ్ల సందర్శన మైలురాయిని అధిగమించింది. శుక్రవారం ఒక్కరోజే అదనంగా 1.30 లక్షల ఇళ్లను సందర్శించడంతో మొత్తం సందర్శనల సంఖ్య కోటికి చేరింది. రాష్ట్రంలో మొత్తం 1,35,91,105 ఇళ్లు ఉండగా, ఇప్పటివరకు సందర్శించిన ఇళ్ల సంఖ్య 73.6 శాతానికి చేరడం విశేషం. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో ఒక్క దాన్ని కూడా మినహాయించకుండా ఈ కార్యక్రమం కొనసాగుతోంది. కూటమి ప్రభుత్వం ఏర్పడిన రెండేళ్లలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేసేందుకు తెలుగుదేశం పార్టీ ప్రతిష్ఠాత్మకంగా 'ఇంటింటికీ తెలుగుదేశం-2 ఏళ్ల నమ్మకం అభివృద్ధి, సంక్షేమం' పేరిట ఈ కార్యక్రమం చేపట్టింది. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు రోజుకు సగటున 2 లక్షలకుపైగా ఇళ్లను సందర్శించారు. ప్రభుత్వ పనితీరును వివరిస్తూనే ఆయా కుటుంబాల సమస్యలను, స్థానిక

మిగతాది 2లో

# కొండా సురేఖకు భద్రత ఉపసంహరణ!

- మంత్రివర్గం నుంచి కొండా సురేఖ తొలగింపు
- మంత్రి హోదాలో కేటాయించిన బుల్లెట్ ప్రూఫ్ వాహనం వెనక్కి
- ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ గన్‌మెన్లను రీకాల్ చేసిన ప్రభుత్వం
- మంత్రి పదవి నుంచి తొలగించిన మరుసటిరోజే చర్యలు
- ప్రభుత్వ నిర్ణయంపై తెలంగాణ రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చ


తెలంగాణ మాజీ మంత్రి కొండా సురేఖకు రాష్ట్ర ప్రభుత్వం అధికారిక భద్రతను పూర్తిగా ఉపసంహరించుకుంది. మంత్రివర్గం నుంచి ఆమెను తొలగించిన మరుసటి రోజే ఈ చర్యలు తీసుకోవడం రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చనీయాంశంగా మారింది. మంత్రి హోదాలో ఆమెకు కేటాయించిన బుల్లెట్ ప్రూఫ్ వాహనంతో పాటు, ఇంటెలిజెన్స్ సెక్యూరిటీ వింగ్ పరిధిలోని ప్రత్యేక గన్‌మన్లను ప్రభుత్వం తక్షణమే వెనక్కి పిలిపించింది.



2

# విజయ్ తొలి విదేశీ పర్యటన

- సీఎంగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత తొలి విదేశీ పర్యటన
- ఈ నెల 10 నుంచి 16 వరకు బ్రిటన్ లో పర్యటించనున్న విజయ్
- భార్య, కుమార్తెలను విజయ్ కలుస్తాడంటూ ప్రచారం



తమిళనాడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత విజయ్ తన తొలి అధికారిక విదేశీ పర్యటనకు సిద్ధమవుతున్నారు. రాష్ట్రానికి భారీగా పారిశ్రామిక పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ఆయన ఈ నెల 10 నుంచి 16 వరకు బ్రిటన్ లో పర్యటించనున్నారు. లండన్‌లో జరిగే పలు కీలక పారిశ్రామికవేత్తల సమావేశాల్లో పాల్గొని ఉన్నత స్థాయి చర్చలు జరపనున్నారు.అయితే, ఈ పర్యటన కేవలం అధికారిక కార్యకలాపాలకే కాకుండా ఆయన

మిగతాది 2లో

# ట్రంప్ దృష్టిలో మోదీ అగ్రస్థానం

- మోదీని కలవడానికి ట్రంప్ ఆసక్తిగా ఉన్నారన్న సెర్గియో గోర్
- డిసెంబర్‌లో జీ20 సదస్సు కోసం అమెరికా పర్యటనకు మోదీ
- భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం త్వరలో ఖరారయ్యే సూచనలు
- 500 బిలియన్ డాలర్ల వాణిజ్య లక్ష్యం

2



జీ20 సదస్సు కోసం భారత ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా వెళ్లనున్న నేపథ్యంలో ఇరు దేశాల మధ్య కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. మోదీని కలవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎంతగానో కోరుకుంటున్నారని అమెరికా రాయబారి సెర్గియో గోర్ తెలిపారు. డిసెంబర్‌లో ఫ్లోరిడాలో జరిగే

# అక్షరాస్యతపై

## కూటమి ప్రభుత్వం తప్పుడు ప్రచారం: జగన్

కేంద్ర ప్రభుత్వ గణాంకాలను ఉటంకిస్తూ వివరణ ఇచ్చిన మాజీ సీఎం

- ఏపీ అక్షరాస్యతపై మంత్రి లోకేశ్ ప్రకటనను తప్పుబట్టిన జగన్
- ఇది పూర్తిగా తప్పుడు సమాచారంతో కూడిన ప్రచారమని విమర్శ
- ప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థులు తగ్గుతున్నారని ఆందోళన వ్యక్తీకరణ
- విద్యాశాఖపై దృష్టి పెట్టాలని లోకేశ్‌కు సూచించిన జగన్



ఏపీలో అక్షరాస్యత రేటు 2024లో 72.6శాతం నుంచి 2026 నాటికి 82.1శాతానికి పెరిగిందంటూ రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ చేసిన ప్రకటనపై మాజీ ముఖ్యమంత్రి, వైసీపీ అధ్యక్షుడు జగన్ తీవ్రంగా స్పందించారు. చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని చూసి తాను దిగ్భ్రాంతికి గురయ్యానని ఆయన పేర్కొన్నారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు.

మిగతా 2లో

# స్థానిక ఎన్నికలే లక్ష్యం..

## ఎన్డీయే సమన్వయ కమిటీ కీలక భేటీ

- ఎన్నికల సన్నద్ధత, భాగస్వామ్య పక్షాల మధ్య సమన్వయంపై విస్తృత చర్చ
- క్షేత్రస్థాయిలో ఐక్యంగా పనిచేయాలని నాయకుల నిర్ణయం
- ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని తీర్మానం

2



రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు ఎన్డీయే కూటమి సన్నద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో భాగస్వామ్య పక్షాల సమన్వయ కమిటీ కీలక సమావేశం నిర్వహించింది. ఎన్నికల వ్యూహాలు, క్షేత్రస్థాయిలో అనుసరించాల్సిన కార్యాచరణపై ఈ సమావేశంలో విస్తృతంగా చర్చించారు.ఎన్నికల సన్నద్ధత, భాగస్వామ్య పార్టీల మధ్య సమన్వయం, నాయకులు-కార్యకర్తల మధ్య ఐక్యత వంటి అంశాలు ఈ భేటీలో ప్రధాన అజెండాగా ఉన్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే

2



# ఈ పని చేస్తే రేషన్ కార్డు కట్..

- ప్రభుత్వం ఇచ్చిన సన్నబియ్యాన్ని విక్రయిస్తే రేషన్ కార్డులు రద్దు చేస్తామని హెచ్చరిక
- అర్హులైన పేదలకు ఇళ్లు ఇవ్వని సర్పంచుల పదవులు ప్రమాదంలో పడతాయని స్పష్టీకరణ
- పోడు భూముల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ

ప్రభుత్వం సంక్షేమ పథకాల కింద అందిస్తున్న సన్న బియ్యాన్ని లబ్ధిదారులు అక్రమంగా అమ్ముకుంటే వారి రేషన్ కార్డులను రద్దు చేస్తామని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తీవ్రంగా హెచ్చరించారు. పేదల ఆకలి తీర్చడానికి ఉద్దేశించిన బియ్యాన్ని దుర్వినియోగం చేస్తే కఠిన చర్యలు తప్పవని ఆయన స్పష్టం చేశారు. శుక్రవారం ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలం పూతాని తండాలో పలు అభివృద్ధి పనులను ప్రారంభించిన అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి ప్రసంగించారు.

# అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలి

రాష్ట్రంలో అత్యంత ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హకీంపేట్ ఎడ్యుకేషన్ హబ్ పనుల పురోగతిని సీఎం పరిశీలించారు. వివిధ విద్యా సంస్థల భవన సముదాయాల నిర్మాణాలను క్షేత్రస్థాయిలో ఒక్కొక్కటిగా పరిశీలిస్తూ.. అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. ప్రభుత్వ వైద్య, వెటర్నరీ, నర్సింగ్, ఫిజియో థెరపీ, పారామెడికల్, ఇంజినీరింగ్ కాలేజీ, 430 పడకల ఆస్పత్రితోపాటు యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షి యల్ స్కూల్ భవనాలు, హాస్టళ్ల భవన సముదాయాలను పరిశీలించారు. ఎడ్యుకేషన్ హబ్‌లో జరిగే అన్ని నిర్మాణాల విషయంలోనూ సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా సీఎం అధికారులకు సూచించారు. నిర్మాణాల్లో నాణ్యత, ఇతర సాంకేతిక అంశాల విషయాల్లో ఎప్పటికప్పుడూ పర్యవేక్షించాలని సూచించారు. వర్షాల సమయంలో నీరు నిల్వకుండా వాటర్ హార్వెస్టింగ్ వెల్స్‌ను ఏర్పాటు చేయాలని, వర్షపు నీటిని ఒడిసిపట్టి ల్యాండ్‌స్కేపింగ్ పనులకు వినియోగించుకునేలా ప్రణాళికలు రూపొందించాలని చెప్పారు.

అభివృద్ధి పనులపై ఉన్నతాధికారులతో సమీక్ష

నియోజకవర్గ అభివృద్ధి పనులపై ఉన్నతాధికారులతో సీఎం సమీక్షించారు. కొడంగల్ నియోజకవర్గంలో ఇరిగేషన్ ప్రాజెక్టుల పురోగతిపై ఉన్నతాధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. గత సమీక్షా సమావేశంలో సీఎం సూచనలకు అనుగుణంగా మక్తల్- నారాయణపేట్- కొడంగల్ ఎత్తిపోతల ప్రాజెక్టుకు సంబంధించి పంప్ హౌస్ ల పనులను ముందుకు తీసుకెళుతున్నామని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. ఫేజ్-2 పనులకు వీలైనంత త్వరగా టెండర్లు పిలిచి, ప్రాజెక్టు పనుల్లో వేగం పెంచేందుకు ప్రతి సంవత్సరానికి అవసరమైన బడ్జెట్‌కు సంబంధించి పూర్తి వివరాలను అందించాలని సీఎం అధికారులను ఆదేశించారు. ప్రాజెక్టుకు సంబంధించి పెండింగ్ భూసేకరణ పనులను త్వరగా పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ఫేజ్-1 పనులను డిసెంబర్ 2027 నాటికి, ఫేజ్-2 పనులను అక్టోబర్ 2028 నాటికి పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు సీఎంకు అధికారులు వివరించారు. శుక్రవారం రాత్రి కొడంగల్‌లోనే సీఎం బస చేయనున్నారు. శనివారం కూడా కొడంగల్‌లో సీఎం పర్యటన కొనసాగనుంది. ఈ సమావేశంలో సీఎం ప్రిన్సిపల్ సెక్రెటరీ శ్రీధర్, ఎమ్మెల్యేలు రామ్మోహన్ రెడ్డి, మనోహర్ రెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులు, సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, కాడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, పోలీస్ ఉన్నతాధికారులు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

మద్దూరులో అభివృద్ధి పనుల పరిశీలన

నారాయణపేట జిల్లా కొడంగల్ నియోజకవర్గంలోని మద్దూరు మండల కేంద్రంలో కొనసాగుతున్న పలు అభివృద్ధి పనులను ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి పరిశీలించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాల భవన నిర్మాణానికి కేటాయించిన స్థలం, నిర్మాణ విస్తీర్ణం, తరగతి గదులు, ప్రయోగశాలలు తదితర వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. కళాశాల భవనం పక్కన ప్రధాన రహదారి వైపు ఉన్న అదనపు భూమిని సర్వే చేయించాలని, అది పట్టా భూమి అయితే కొనుగోలు చేసి కళాశాలకు విశాలమైన ప్రాంగణం, ప్రహరీ నిర్మాణానికి అవసరమైన చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్‌కు ముఖ్యమంత్రి సూచించారు. అనంతరం సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/ కళాశాల నిర్మాణ పనులను కూడా పరిశీలించారు. గురుకుల పాఠశాల నిర్మాణానికి స్థలం ఇచ్చిన దాతలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని ముఖ్యమంత్రి ఆదేశించారు.



# కోటి ఇళ్లను దాటిన 'ఇంటింటికీ తెలుగుదేశం

ప్రభుత్వ పథకాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు. ప్రజల నుంచి వచ్చే సూచనలు, సలహాలు, సమస్యలను సంబంధిత ప్రజాప్రతినిధుల దృష్టికి తీసుకెళ్లి వాటికి పరిష్కారాన్ని చూపే విధంగా పార్టీ శ్రేణులు పనిచేశాయి. ఈ కార్యక్రమంలో పార్టీ అధినేత, సీఎం చంద్రబాబుతో పాటు ఆయన సతీమణి భువనేశ్వరి, పార్టీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ లోకేశ్, మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఇతర ప్రజాప్రతినిధులు అందరూ భాగస్వాములయ్యారు. గొప్ప మైలురాయిని సాధించిన పార్టీ శ్రేణులను లోకేశ్, పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు అభినందించారు.

40 రోజుల్లో రికార్డులు

ఒకే రోజులో అత్యధికంగా 19,405 బూత్‌లలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఒకే రోజులో ఏకంగా 28,397 మంది కార్యకర్తలు క్షేత్రస్థాయి పర్యటనల్లో పాల్గొన్నారు. క్షేత్రస్థాయిలో ప్రతి కార్యకర్త సగటున రోజుకు 12 ఇళ్లను పలకరిస్తున్నారు. మొదటి వారం తర్వాత నుంచి ఈ వేగం ఎక్కడా తగ్గకుండా స్థిరంగా కొనసాగుతోంది. ఆగస్టు 8వ తేదీన ఒకే రోజు అత్యధికంగా 3,51,229 ఇళ్లను సందర్శించారు. అలాగే ఒకే గంటలో అత్యధికంగా 48,899 ఇళ్లను టీడీపీ కార్యకర్తలు సందర్శించారు.

ప్రతి ఇంటి సందర్శనకు డిజిటల్ ధ్రువీకరణ

పర్యటనల్లో ఎక్కడా ఎలాంటి తప్పులకు తావులేకుండా ప్రతి సందర్శనను మై టీడీపీ యాప్‌లో టీడీపీ శ్రేణులు తప్పనిసరిగా నమోదు చేస్తున్నారు. సందర్శించిన ఇళ్లలో 82 శాతం ఇళ్లను ఫొటో ఆధారంగా డిజిటల్ పద్ధతిలో ధ్రువీకరించారు. కచ్చితమైన లెక్కలు, పూర్తి పారదర్శకతతో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నారు.

# ట్రంప్ దృష్టిలో మోదీ అగ్రస్థానం

ఇరు దేశాల మధ్య కీలక పరిణామాలు చోటుచేసుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. మోదీని కలవాలని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఎంతగానో కోరుకుంటున్నారని అమెరికా రాయబారి సెర్గియో గోర్ తెలిపారు. డిసెంబర్‌లో ఫ్లోరిడాలో జరిగే జీ20 సదస్సు కేవలం బహుపాక్షిక సమావేశాలకే పరిమితం కాకపోవచ్చని ఆయన వ్యాఖ్యానించారు.

ట్రంప్ దృష్టిలో మోదీ స్నేహితుడని, 35 మంది నేతలు వస్తే ఎవరిని కలవాలనుకుంటారని అడిగితే.. మోదీ ఆయన జాబితాలో అగ్రస్థానంలో ఉంటారని గోర్ చెప్పారు. 2020లో భారత పర్యటనను ట్రంప్ ఇప్పటికీ ఎంతో ఇష్టంగా గుర్తుచేసుకుంటున్నారని, వచ్చే ఏడాది ఆయన భారత్‌కు వచ్చే అవకాశం కూడా ఉందని సంకేతాలు ఇచ్చారు. అమెరికా-భారత్ సంబంధాలు ఇతర దేశాలు అసూయపడే రీతిలో ఉన్నాయని వ్యాఖ్యానించారు.

భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందంపై కూడా గోర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అమెరికా సుప్రీంకోర్టు తీర్పు తర్వాత చర్చలను మళ్లీ కొనసాగిస్తున్నామని, ఒప్పందం "చాలా దగ్గర్లోనే ఉంది" అని తెలిపారు. రాబోయే కొన్ని నెలల్లో ఒప్పందం ఖరారవుతుందని ఆశిస్తున్నట్లు చెప్పారు. ప్రస్తుతం ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్యం సుమారు 240 బిలియన్ డాలర్లు ఉండగా.. దీన్ని 500 బిలియన్ డాలర్లకు పెంచాలని మోదీ, ట్రంప్ లక్ష్యంగా పెట్టుకున్నారు.

భారత స్థిరత్వం కీలకం

భారత్ ఆర్థికంగా బలపడటం అమెరికాకు కూడా ప్రయోజనకరమని గోర్ అన్నారు. మోదీ దేశానికి స్థిరత్వాన్ని అందిస్తున్నారని ప్రశంసించారు. అమెరికా కంపెనీలు భారత్‌లో పెట్టుబడులు పెంచుతున్నాయని, మైక్రోసాఫ్ట్, గూగుల్ వంటి సంస్థలు డేటా సెంటర్లు, ఏఐ కేంద్రాలు, ఔషధ రంగాల్లో విస్తరిస్తున్నాయని చెప్పారు. అమెరికాలోకి కొత్తగా 24 బిలియన్ డాలర్ల పెట్టుబడులను ఆకర్షించడంలోనూ రాయబార కార్యాలయం సహకరించిందన్నారు.

రక్షణ బంధం మరింత బలోపేతం

భారత్ తమకు విశ్వసనీయమైన రక్షణ భాగస్వామి అని గోర్ పేర్కొన్నారు. రక్షణ సంబంధాలు కేవలం ఆయుధాల కొనుగోళ్లకే పరిమితం కావని, పరస్పర విశ్వాసం కూడా కీలకమని చెప్పారు. జావెలిన్ క్షిపణి ప్రాజెక్టు, అపాచీ హెలికాప్టర్ల సరఫరా, మరిన్ని రక్షణ పరికరాలపై చర్చలను ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు. అమెరికాతో భారత్ ఇతర దేశాల కంటే ఎక్కువగా సైనిక విన్యాసాలు నిర్వహిస్తోందన్నారు.

వరుస పర్యటనలతో బంధం బలోపేతం

అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో అక్టోబర్‌లో మరోసారి భారత్‌కు రానున్నారు. తక్కువ వ్యవధిలో విదేశాంగ మంత్రి రెండుసార్లు భారత్‌కు రావడం అరుదని గోర్ అన్నారు. మరికొందరు అమెరికా కేబినెట్ మంత్రులు, మూడు రాష్ట్రాల గవర్నర్లు కూడా ఈ ఏడాది భారత్‌లో పర్యటించే అవకాశం ఉందన్నారు. విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ కూడా వచ్చే నాలుగు నెలల్లో మూడుసార్లు అమెరికా వెళ్లే అవకాశం ఉందని తెలిపారు.

క్వాడ్‌పై అమెరికా ప్రత్యేక ఆసక్తి

భారత్, అమెరికా, జపాన్, ఆస్ట్రేలియాతో కూడిన క్వాడ్ కూడా ఇరు దేశాల భాగస్వామ్యంలో కీలకమని గోర్ అన్నారు. మానవతా సాయం, విపత్తుల నిర్వహణ, సైనిక సహకారం, కృత్రిమ మేధ, డేటా సెంటర్లు, కీలక ఖనిజాల రంగాల్లో నాలుగు దేశాలు కలిసి పనిచేస్తున్నాయని చెప్పారు. త్వరలో నాలుగు దేశాల నేతల శిఖరాగ్ర సమావేశం నిర్వహించేందుకు అమెరికా ఆసక్తిగా ఉందన్నారు.

## బెంగాల్ ప్రభుత్వ సలహాదారుగా మిథున్ చక్రవర్తి.. సీఎం కీలక ప్రకటన

పశ్చిమ బెంగాల్ ప్రభుత్వానికి సాంస్కృతిక సలహాదారు (కల్చరల్ అడ్వైజర్)గా బాలీవుడ్ ప్రముఖ నటుడు మిథున్ చక్రవర్తి నియమితుడయ్యారు. ఈ మేరకు ముఖ్యమంత్రి సువేందు అధికారి శుక్రవారం అధికారికంగా ప్రకటించారు. కోల్‌కతా శివారులోని న్యూ టౌన్‌లో 'ఉత్తమ్ కుమార్ ఫిలిం సెంటర్' నిర్మాణానికి శంకుస్థాపన చేసిన సందర్భంగా ఆయన ఈ కీలక ప్రకటన చేశారు.

ఈ కార్యక్రమంలో సీఎం సువేందు అధికారి మాట్లాడుతూ.. రూ.25 కోట్ల వ్యయంతో ఈ ఫిలిం సెంటర్‌ను నిర్మిస్తున్నామని, ఇందుకు అవసరమైన నిధులను రాష్ట్ర సమాచార, సాంస్కృతిక శాఖ ఇప్పటికే మంజూరు చేసిందని తెలిపారు. ఫిలిం సెంటర్ డిజైన్‌ను ఖరారు చేసే బాధ్యతను పూర్తిగా బెంగాలీ సినీ రంగ నిపుణులకే అప్పగిస్తామని, ప్రభుత్వం ఇందులో ఎలాంటి జోక్యం చేసుకోదని ఆయన స్పష్టం చేశారు. "ఈ రంగంతో సంబంధం ఉన్నవారికే ఆ పనిలో పూర్తి స్వేచ్ఛ ఇవ్వాలి. మా పని కేవలం మద్దతు ఇవ్వడమే. ప్రతి విషయంలో జోక్యం చేసుకోవడం సరికాదు" అని సీఎం అన్నారు.

కోల్‌కతాలోని ప్రఖ్యాత నందన్ కల్చరల్ సెంటర్ మాదిరిగా ఈ కొత్త ఫిలిం సెంటర్‌ను నిర్మించనున్నారు. ఈ ప్రాజెక్టులో మొత్తం మూడు విభాగాలు ఉంటాయి. మొదటి విభాగంలో 750 సీట్ల సామర్థ్యంతో రెండు సినిమా హాళ్లు, ఒక ప్రివ్యూ థియేటర్, ఫుడ్ కోర్ట్, పార్కింగ్ సదుపాయాలు ఏర్పాటు చేస్తారు. రెండో విభాగంలో 1,000 సీట్ల ఆడిటోరియం, సాంస్కృతిక కార్యక్రమాల కోసం ఓపెన్-ఎయిర్ థియేటర్ ఉంటాయి. మూడో విభాగంలో యానిమేషన్, విజువల్ ఎఫెక్ట్స్, గేమింగ్, పోస్ట్-ప్రొడక్షన్ కోసం అత్యాధునిక ల్యాబొరేటరీలు, స్టూడియోలు నిర్మిస్తారు.

ఇప్పటికే సాయిల్ టెస్టింగ్, స్థల ఎంపిక పూర్తయ్యాయని, డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్ట్ (డీపీఆర్) ప్రక్రియ కొనసాగుతోందని సీఎం వివరించారు. వర్షాకాలం ముగిసిన వెంటనే పశ్చిమ బెంగాల్ హౌసింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో నిర్మాణ పనులు మొదలవుతాయని తెలిపారు. సెప్టెంబర్ 6 వరకు టాలీవుడ్ (బెంగాలీ చిత్ర పరిశ్రమ) కు చెందిన పలువురు ప్రముఖులను సన్మానించనున్నట్లు, ఈ సన్మాన గ్రహీతల ఎంపికలో కూడా ప్రభుత్వం జోక్యం చేసుకోదని, సినీ పరిశ్రమ కమిటీయే ఆ బాధ్యత తీసుకుంటుందని ఆయన స్పష్టం చేశారు.



## అక్షరాస్యతపై కూటమి ప్రభుత్వం తప్పుడు ప్రచారం: జగన్

2026 క్యాలెండర్ సంవత్సరం ఇంకా పూర్తి కానందున, అక్షరాస్యతకు సంబంధించి ఏ అధికారిక సంస్థ కూడా గణాంకాలను విడుదల చేయలేదని జగన్ స్పష్టం చేశారు. కేంద్ర గణాంకాలు, కార్యక్రమాల అమలు మంత్రిత్వ శాఖకు చెందిన ఎన్ఎస్ఎస్ఓ విడుదల చేసిన 'పీరియాడిక్ లేబర్ ఫోర్స్ సర్వే' (పీఎల్ఎఫ్ఎస్) 2023-24 వార్షిక నివేదికను ఆయన ఉటంకించారు. దాని ప్రకారం.. 2023 జూన్ నుంచి 2024 జూన్ మధ్య కాలంలో ఏపీలో ఏడేళ్లకు పైబడిన వారిలో అక్షరాస్యత 72.6శాతంగా ఉందని, ఇదే 2018-19లో 69.1శాతంగా ఉండేదని గుర్తుచేశారు. అంతేకాకుండా, 2026 జులై 2న ప్రచురించిన పీఎల్ఎఫ్ఎస్ 2025 నివేదిక ప్రకారం.. 2025 జనవరి నుంచి 2025 డిసెంబర్ మధ్య కాలంలో రాష్ట్ర అక్షరాస్యత 71.4శాతంగా నమోదైందని తెలిపారు. వాస్తవాలు ఇంత స్పష్టంగా ఉన్నప్పుడు, ప్రభుత్వం తప్పుడు వాదనలతో ప్రజలను మభ్యపెట్టాలని చూడటం అత్యంత దురదృష్టకరమని జగన్ వ్యాఖ్యానించారు. ప్రస్తుత రాష్ట్ర ప్రభుత్వ విధానాల కారణంగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు తగ్గి, ప్రైవేట్ పాఠశాలల్లో ప్రవేశాలు పెరుగుతున్నాయని కేంద్ర విద్యాశాఖకు చెందిన యూడీఐఎస్ఈ గణాంకాలు వెల్లడిస్తున్నాయని, ఇది ఆందోళన కలిగించే విషయమని జగన్ అన్నారు. ఆర్థికంగా వెనుకబడిన వర్గాల పిల్లలకు విద్యను మరింత అందుబాటులోకి ఎలా తీసుకురావాలనే దానిపై దృష్టి పెట్టాల్సింది పోయి, టీడీపీ కూటమి ప్రభుత్వం మోసపూరిత వ్యూహాలతో తప్పుడు ప్రచారాలు చేసుకోవడంలో నిమగ్నమైందని విమర్శించారు. విద్యాశాఖ మంత్రి తన శాఖపై ఎక్కువ సమయం కేటాయించాలి కానీ 'రెడ్ బుక్ గవర్నెన్స్' మీద కాదని లోకేశ్‌కు హితవు పలికారు.

## స్థానిక ఎన్నికలే లక్ష్యం..

# ఎన్డీయే సమన్వయ కమిటీ కీలక భేటీ

మధ్య సమన్వయం, నాయకులు-కార్యకర్తల మధ్య ఐక్యత వంటి అంశాలు ఈ భేటీలో ప్రధాన అజెండాగా ఉన్నాయి. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థుల విజయాన్ని లక్ష్యంగా చేసుకుని పక్కా కార్యాచరణతో ముందుకు సాగాలని నాయకులు నిర్ణయించారు. గ్రామ, మండల స్థాయిలలో కూటమి నేతలంతా సమన్వయంతో పనిచేయాలని తీర్మానించారు. క్షేత్రస్థాయిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని సమావేశంలో అభిప్రాయపడ్డారు. అదే సమయంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని నిర్ణయించారు. భాగస్వామ్య పార్టీల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసుకుని, ఐక్యంగా పనిచేయడం ద్వారా స్థానిక ఎన్నికల్లో ఘన విజయం సాధించాలని నాయకులు పిలుపునిచ్చారు.

# ఈ పని చేస్తే రేషన్ కార్డు కట్..

కొంతమంది లబ్ధిదారులు ప్రభుత్వం ఇస్తున్న సన్న బియ్యాన్ని బయట అమ్ముకుంటున్నట్లు తమ దృష్టికి వచ్చిందని మంత్రి తెలిపారు. ఇది చాలా తప్పుడు పద్ధతని, పేదల కోసం ఉద్దేశించిన పథకాలను దుర్వినియోగం చేయవద్దని హితవు పలికారు. ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిని గుర్తించి, వారి రేషన్ కార్డులను రద్దు చేయడానికి కూడా వెనుకాడబోమని తేల్చి చెప్పారు. ఇక, అర్హులైన ప్రతి పేద కుటుంబానికి, ముఖ్యంగా గుడిసెల్లో నివసించే వారికి తక్షణమే ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని మంత్రి అధికారులను, ప్రజాప్రతినిధులను ఆదేశించారు. ఇళ్ల కేటాయింపులో పార్టీలకు అతీతంగా పేదరికాన్నే ప్రామాణికంగా తీసుకోవాలని, ఈ విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సర్పంచులు తమ పదవులు కోల్పోవాల్సి వస్తుందని గట్టిగా హెచ్చరించారు. ఈ ఏడాది వర్షపాతం తక్కువగా నమోదై పంటలు దెబ్బతినే ప్రమాదం ఉందని, తీవ్ర కరువు పరిస్థితులు ఎదురుకావచ్చని శాస్త్రవేత్తలు హెచ్చరిస్తున్నారని తుమ్మల ఆందోళన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో, తక్కువ నీటితో అధిక దిగుబడినిచ్చే పామాయిల్ పంట సాగు చేపట్టాలని రైతులకు సూచించారు. పామాయిల్ సాగు చేసేవారికి అవసరమైన అన్ని సదుపాయాలను ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందని భరోసా ఇచ్చారు. రైతులకు భరోసా కల్పిస్తూ, రఘునాథపాలెం మండలానికి శుక్రవారం రాత్రికే సాగునీటిని విడుదల చేస్తున్నామని, రైతులు మరుసటి రోజు మోటార్లు ఆన్ చేసుకోవచ్చని తెలిపారు. ఆర్వోఎఫ్ఆర్ పట్టాలు ఉన్నవారికి బోరుబావుల అనుమతులు ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. దశాబ్దాలుగా అపరిష్కృతంగా ఉన్న పోడు భూముల సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని, పూర్తిగా వ్యవసాయంపై ఆధారపడిన కుటుంబాలకు అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. అభివృద్ధి పనుల గురించి ప్రస్తావిస్తూ, మండలంలో రూ.75 కోట్లతో 200 డంపర్ రోడ్లతో పాటు పొలాలకు వెళ్లే దారులను నిర్మిస్తామని ప్రకటించారు. విద్య యొక్క ప్రాముఖ్యతను నొక్కిచెప్పిన ఆయన, త్వరలోనే ఒక స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర్ టీఎస్, అటవీ శాఖ అధికారి అనుజ్ అగర్వాల్, భద్రాచలం ఐటీడీఏ ప్రాజెక్ట్ ఆఫీసర్ రాహుల్ తదితర అధికారులు పాల్గొన్నారు.

# కొండా సురేఖకు భద్రత ఉపసంహరణ

రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గురువారం కొండా సురేఖను మంత్రి పదవి నుంచి



తొలగించిన విషయం తెలిసిందే. ఈ నిర్ణయం వెలువడిన కొన్ని గంటల్లోనే ఆమె భద్రతకు సంబంధించిన ఏర్పాట్లను రద్దు చేస్తూ అధికారులు చర్యలు చేపట్టారు. దీనితో ఆమె అధికారిక కాన్వాయ్, ఎస్కార్ట్ భద్రత పూర్తిగా నిలిచిపోయాయి. ప్రోటోకాల్ నిబంధనల ప్రకారమే ఈ నిర్ణయం తీసుకున్నట్లు ప్రభుత్వ వర్గాలు చెబుతున్నాయి. ఒక వ్యక్తి మంత్రి పదవిలో లేనప్పుడు, వారికి కేటాయించిన ప్రత్యేక భద్రతను ఉపసంహరించడం సాధారణ ప్రక్రియ అని అధికారులు పేర్కొంటున్నారు. అయితే, మంత్రి పదవి నుంచి తొలగించిన వెంటనే ఇంత వేగంగా భద్రతను వెనక్కి తీసుకోవడంపై రాజకీయ విశ్లేషకులు భిన్నమైన అభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. ఇది కొండా కుటుంబానికి ప్రభుత్వం పంపిన ఒక బలమైన సంకేతంగా కొందరు భావిస్తున్నారు. ఈ వరుస పరిణామాల నేపథ్యంలో కొండా సురేఖ తన భవిష్యత్ రాజకీయ ప్రస్థానాన్ని ఎలా మలచుకుంటారనే అంశం తెలంగాణ రాజకీయాల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఆమె తదుపరి అడుగులపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది.

# విజయ్ తొలి విదేశీ పర్యటన




వ్యక్తిగత జీవితానికి సంబంధించింది అంటూ జోరుగా ప్రచారం జరుగుతోంది. ఇటీవల విజయ్ భార్య సంగీత విడాకుల పిటిషన్‌ను ఉపసంహరించుకోవడంతో వారిద్దరి మధ్య మనస్పర్థలు తొలగిపోయాయనే వార్తలు జోరుగా వినిపిస్తున్న నేపథ్యంలో, లండన్‌లో నివసిస్తున్న భార్య సంగీత, కుమార్తె దివ్యలను ఆయన ఈ పర్యటనలో కలుసుకోనున్నారని ప్రచారం జరుగుతోంది. మరోవైపు, ఇదే సమయంలో నటి త్రిష కూడా ఓ షూటింగ్ నిమిత్తం యూరప్‌లోనే ఉండటంతో సోషల్ మీడియాలో రకరకాల ఊహాగానాలు వ్యక్తమవుతున్నాయి. మొత్తానికి, రాష్ట్రంలో పెట్టుబడులు సాధించే ముఖ్యమైన లక్ష్యంతో పాటు వ్యక్తిగత జీవితపు ప్రాధాన్యతల నడుమ సీఎం విజయ్ తొలి విదేశీ పర్యటన అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది.

## అంగన్వాడి కేంద్రంలో కృష్ణాష్టమి వేడుకలు

**అలరించిన చిన్నారుల నృత్యాలు**



మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం గాజులపల్లె గ్రామంలోని ఎస్సీ కాలనీ అంగన్వాడి కేంద్రంలో కృష్ణాష్టమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం కృష్ణ భగవానుడి జన్మదిన సందర్భంగా అంగన్వాడి టీచర్ లక్ష్మీనారాయణమ్మ ఆధ్వర్యంలో చిన్నారులను కృష్ణుడు,గోపికల వేషధారణ వేసి సుందరంగా అలంకరించారు.కృష్ణుడు, గోపికలను మధ్యలో నిలబెట్టి చుట్టూ చిన్న పిల్లలు తిరుగుతూ జై కృష్ణ గోపాల కృష్ణ అంటూ ఆటపాటలతో ఆడుతూ సంబరంగా జరుపుకున్నారు. చిన్నారుల నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## వేదవతి నిర్మాణానికి జీ.ఓ జారీ చేయడం పై ఎంపీ బస్తిపాటి నాగరాజు హర్షం

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంత ప్రయోజనాల కోసం



ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న వేదవతి ఎత్తిపోతల పథకం నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా ఆమోదం తెలుపుతూ జీ.ఓ ఆర్టీ నెంబర్ 497 జారీ చేయడంపై ఎంపీ బస్తిపాటి నాగరాజు హర్షం వ్యక్తం చేశారు..జిల్లాలో కరువు ను శాశ్వతంగా నివారించి, వలసలను తగ్గించాలన్న లక్ష్యంతో 2019 లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం 1799.80 కోట్ల అంచనా వ్యయంతో పాలన అనుమతి ఇచ్చిందని, అయితే గత గొడ్డలి పార్టీ ప్రభుత్వంలో వేదవతి నిర్లక్ష్యానికి గురైందని మండిపడ్డారు..కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రాజెక్టు పనులను ప్రాధాన్యత క్రమంలో చేర్చారన్నారు...ఇప్పుడు 1942.80 కోట్ల తో పరిపాలనా అనుమతులు ఇస్తూ జీవో జారీ చేయడం అభినందనీయమన్నారు...ఈ ప్రాజెక్టు పూర్తి అయితే ఆలూరు, ఆదోని, మంత్రాలయం నియోజకవర్గాల్లో 80 వేల ఎకరాలకు సాగునీరు అందడంతో పాటు, 196 గ్రామాలకు తాగునీరు అందుతుందన్నారు...ఆస్పరి సంజీవని గ్రామసభలో ఇచ్చిన మాటకు కట్టుబడి నిధులు మంజూరు చేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు కు జిల్లా ప్రజల తరుపున ఎంపీ నాగరాజు కృతజ్ఞతలు తెలిపారు...

## ఆయా పోస్టుకు దరఖాస్తు చేసుకోండి:సిడిపిఓ




మహానంది, పల్లె వెలుగు మహానంది మండలం బసాపురం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో ఖాళీగా ఉన్న ఆయా పోస్టుకు ఓసి మహిళ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆత్మకూరు సిడిపిఓ కోటేశ్వరమ్మ పేర్కొన్నారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు 1-7-2026 సంవత్సరం నాటికి 21 ఏళ్లు నిండి 35 ఏళ్ల లోపు వయస్సు కలిగి స్థానిక వివాహిత మహిళలై ఉండాలన్నారు.ఆయా పోస్టుకు దరఖాస్తు చేసుకునేవారు పది ఉత్తీర్ణత ఉండాలన్నారు. దరఖాస్తులను ఈ నెల 18 లోపు ఆత్మకూరులోని సిడిపిఓ కార్యాలయంలో అందజేయాలన్నారు.

## భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణజన్మాష్టమి పండుగ వేడుకలు

**-పూజల్లో పాల్గొన్న భక్తులు -రాధకృష్ణుల వేషధారణలో చిన్నారులు**

దొర్నిపాడు సెప్టెంబర్ 4 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడుమండలంలో శ్రీకృష్ణజన్మాష్టమి



పండుగ వేడుకలను శుక్రవారం ప్రజలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్థానిక అంకాలమ్మ ఆలయ ఆవరణలో ఏర్పాటు చేసిన మండపంలో శ్రీక్రిష్ణుడిని కొలువుంచి ఉదయం గణపతి పూజ, గోపూజతో పాటు ప్రత్యేక పూజలు చేశారు.



పూజా కార్యక్రమంలో గ్రామానికి చెందిన సారమేకల హుస్సేన్ నయ్య దంపతుల చేత పురోహితులు దోరణాల ప్రసాద్ శర్మపాల్గొని పూజలునిర్వహించారు,అనంతరంభక్తుల కు తీర్థప్రసాదాలు అందజేశారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు బత్తుల నాగేశ్వరరావు,నాగరాజు, చెలుంగారిలక్ష్మినరసింహయాదవ్,అమరేశ్వరయాదవ్, రామక్రిష్ణ,లింగన్న, పంగ రామక్రిష్ణ,సుబ్బయ్య, గోపాల్, నడిపెన్న తదితర యాదవ సోదరులు భక్తులు, ప్రజలు పాల్గొన్నారు

# విద్యార్థులతో బిల్డింగ్ వర్క్ పనులు చేయించిన నంద్యాల అచివర్స్ స్కూల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి-ఏఐవైఎఫ్, ఏఐటియుసి.

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల




పట్టణంలోని స్థానిక ఎన్జీవోస్ కాలనీ లో ఉన్నటువంటి అచివర్స్ పాఠశాల యాజమాన్యం గుట్టు చప్పుడు కాకుండా రాత్రి 10:00 గంటలు దాటిన సమయం తర్వాత చదువు కోసం వచ్చినటువంటి విద్యార్థులతో నిర్మాణంలో ఉన్నటువంటి బిల్డింగ్ పనులకు సంబంధించినటువంటి పైపులు, బండరాళ్లు, ఇతర సామాగ్రిని మోయించడం జరిగిందని, విద్యార్థులు తల్లిదండ్రులు కష్టపడి చదువుకోవడానికి తమ పిల్లలకు వేలకు వేలు ఫీజులు కట్టి అచివర్స్ పాఠశాలలో హాస్టల్లో జాయిన్ చేస్తే పాఠశాల యాజమాన్యం విద్యార్థులతో రాత్రిపూట వెట్టిచాకిరి చేయించడం ఎంతవరకు సమంజసం అని వారు ప్రశ్నించారు. ఈ ఘటన జరిగినప్పటికీ నంద్యాలలో విద్యాశాఖ అధికారులు స్పందించకపోవడం చాలా దారుణమని వారు అన్నారు.నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారులు కల్లుండి చూడలేని పరిస్థితుల్లో ఉన్నారని వారు అన్నారు. విద్యార్థులతో వెట్టిచాకి చేస్తున్నటువంటి ఘటన పైన విద్యాశాఖ అధికారులు స్పందించకపోవడం బాధాకరమన్నారు.కావున తక్షణమే నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి విద్యార్థులతో వెట్టిచాకిరీ చేయించినటువంటి అచివర్స్ స్కూల్ యాజమాన్యంపై బాల కార్మిక చట్టం ప్రకారం కేసులు నమోదు చేయించి, ఆ స్కూల్ యాజమాన్యం గుర్తింపును రద్దు చేసి, స్కూల్ ను సీజ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. నంద్యాల జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించకపోతే ఏఐవైఎఫ్, ఏఐటియుసి సంఘాల ఆధ్వర్యంలో దశల వారి ఆందోళన కార్యక్రమాలకు సిద్ధమవుతామని, ప్రజా సమస్య పరిష్కార వేదికలో ఫిర్యాదు చేస్తామని, రాష్ట్రస్థాయి విద్యాశాఖ అధికారులకు కూడా ఫిర్యాదు చేసి ఆ స్కూల్ గుర్తింపు రద్దు చేసేంతవరకు పోరాటాలు నిర్వహిస్తామని వారు తెలిపారు.

## ప్రజా సమస్యల పరిష్కారానికి తొలి ప్రాధాన్యం: ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి

**కర్నూలు మాధవి నగర్ క్యాంపు కార్యాలయంలో 'గ్రీవెన్స్ డే'**
**అర్జీదారుల సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని అధికారులకు ఆదేశం**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో ప్రజల





సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వాటిని వేగంగా పరిష్కరించడానికే ప్రభుత్వం తొలి ప్రాధాన్యం ఇస్తోందని పాణ్యం నియోజకవర్గ ఎమ్మెల్యే, టీడీపీ నంద్యాల జిల్లా అధ్యక్షురాలు గౌరు చరితారెడ్డి స్పష్టం చేశారు. కర్నూలు నగరంలోని మాధవి నగర్ క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన 'గ్రీవెన్స్ డే' కార్యక్రమంలో ఆమె స్వయంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా పాణ్యం నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి భారీగా తరలివచ్చిన ప్రజలు, రైతులు, మహిళలు తమ సమస్యలపై వినతిపత్రాలు అందజేశారు. అర్జీదారుల వద్దకు వెళ్లి సమస్యలను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, వాటిపై సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గౌరు చరితారెడ్డి సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడారు. తక్షణ పరిష్కారం సాధ్యమైన సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించాలని ఆదేశించారు. ఇతర సమస్యలను నిర్ణీత కాలవ్యవధిలో పరిశీలించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో అధికారులు చిత్తశుద్ధితో వ్యవహరించాలని, ఎలాంటి జాప్యానికి తావులేకుండా బాధితులకు న్యాయం చేయాలని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, పలువురు అధికారులు పాల్గొన్నారు.

# మోదీ సంక్షేమ పథకాలే బీజేపీకి శ్రీరామరక్ష: మండల ఉపాధ్యక్షులు నాగేంద్రుడు

- **కల్లూరు అర్బన్--1 మండల సంస్థాగత సమావేశం విజయవంతం**
- **స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా శ్రేణులకు బీజేపీ జిల్లా నాయకత్వం దిశానిర్దేశం**

పల్లె వెలుగు కర్నూలు బ్యూరో కేంద్రంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలే పార్టీకి అసలైన శ్రీరామరక్ష అని, వాటిని ప్రతి గడపకూ బలంగా తీసుకెళ్లాల్సిన బాధ్యత ప్రతి కార్యకర్తపై ఉందని బీజేపీ కల్లూరు అర్బన్--1 మండల ఉపాధ్యక్షులు నాగేంద్రుడు పేర్కొన్నారు. పాణ్యం నియోజకవర్గ పరిధిలోని కల్లూరు అర్బన్--1 మండల సంస్థాగత సమీక్షా సమావేశం నాగేంద్రుడు అధ్యక్షతన, మండల ఇన్‌ఛార్జ్ మరియు జిల్లా కార్యదర్శి త్రివిక్రమ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన మండల ఉపాధ్యక్షులు నాగేంద్రుడు మాట్లాడుతూ.. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దేశవ్యాప్తంగా ప్రవేశపెట్టిన పేదల సంక్షేమ పథకాలు, ఆవాస్ యోజన, ఆయుష్మాన్ భారత్, ఉజ్వల, కిసాన్ సమ్మాన్ నిధి వంటి విప్లవాత్మక కార్యక్రమాలు అట్టడుగు వర్గాల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని కొనియాడారు. దేశ ప్రగతి కోసం అహర్నిశలు శ్రమిస్తున్న ప్రధాని మోదీ విధానాలను ప్రజల్లోకి విస్తృతంగా ప్రచారం చేసి, మండలంలో పార్టీని అజేయ శక్తిగా నిలబెట్టేందుకు కార్యకర్తలు సైనికుల్లా కదలాలని పిలుపునిచ్చారు.






ఈ సమావేశంలో బీజేపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మతోట రామకృష్ణ పాల్గొని ప్రసంగించారు. మండల స్థాయి కార్యవర్గం మరింత సమన్వయంతో పనిచేస్తూ పార్టీ కార్యక్రమాలను విజయవంతం చేయాలని సూచించారు. బూత్ స్థాయి ఏజెంట్లు (దీూా--2) క్షేత్రస్థాయిలో మూలస్తంభాలని, పార్టీ సంస్థాగత పటిష్టతకు పక్కా ప్రణాళికతో ముందుకు సాగాలని మార్గదర్శనం చేశారు. బీజేపీ జిల్లా ఇన్‌ఛార్జ్, రాష్ట్ర కార్యదర్శి సంధిరెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ.. మండల పరిధిలో పార్టీ నిర్మాణం పకడ్బందీగా ఉండాలని, క్రమం తప్పకుండా సమావేశాలు నిర్వహిస్తూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని స్పష్టం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకొని, మోదీ పాలన విశిష్టతను ఓటర్లకు వివరిస్తూ ఎన్నికల్లో సత్తా చాటాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి ఎస్. గీతా మాధురి రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మాజీ జిల్లా అధ్యక్షులు జి.ఎస్. నాగరాజు యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శులు నాగేశ్వరరావు, మాలతి, జిల్లా ఉపాధ్యక్షులు మద్దిలేటి యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి చిరంజీవి, ఉపాధ్యక్షులు చంద్రశేఖర్, అశోక్ శాస్త్రి, నాగభూషణం, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వీరమ్మ, జిల్లా కార్యవర్గ సభ్యులు మోహన్ రావు పాల్గొన్నారు.

అలాగే బీజేపీ సీనియర్ నాయకులు ఎం. శ్రీనివాసులు, తారకేశ్వర రెడ్డి, శ్రీనివాసులు యాదవ్, నటేష్, ఎన్. భాస్కర్, మీసాల గంగాధర్, బుసన్న యాదవ్, సోమప్ప యాదవ్, సోమయ్య చారి తదితర నాయకులు, బూత్ స్థాయి కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో ఘనంగా పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి

● ఇందిరమ్మ కాలనీ, తనీష్ కన్వెన్షన్ హాల్‌లలో ప్రత్యేక పూజలు ● ప్రజలందరికీ సుఖశాంతులు చేకూరాలని ఆకాంక్ష



పల్లె వెలుగు కర్నూలు బ్యూరో శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకుని వైఎస్సార్‌సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి పలు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కల్లూరు అర్బన్ పరిధిలోని



పెద్దపాడు రోడ్డులో గల ఇందిరమ్మ కాలనీలో స్థానికులు భక్తిశ్రద్ధలతో ఏర్పాటు చేసిన శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. శ్రీకృష్ణుడి విగ్రహానికి పూలమాలలు వేసి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. జగద్గురువు శ్రీకృష్ణుని ఆశీస్సులు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలు, సుఖశాంతులు, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు.

అనంతరం కర్నూలు వెంకటరమణ కాలనీలోని తనీష్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన జన్మాష్టమి వేడుకలతో పాటు ఇస్కాన్ వ్యవస్థాపక ఆచార్యులు శ్రీల ప్రభుపాదుల వారి 130వ వ్యాస పూజా మహోత్సవంలో కాటసాని పాల్గొన్నారు. అక్కడ నిర్వహించిన ఆధ్యాత్మిక పూజా కార్యక్రమాల్లో భక్తులతో కలిసి పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమాల్లో మాజీ డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, మాజీ కో–ఆప్షన్ సభ్యులు కృష్ణమూర్తి, వైఎస్సార్‌సీపీ నాయకులు రంగారెడ్డి, స్థానిక వార్డు నాయకులు, పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.


## పార్టీ సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా పనిచేయాలి: బీజేపీ జిల్లా నాయకత్వం పిలుపు

● కల్లూరు అర్బన్--2 మండల సంస్థాగత సమావేశం నిర్వహణ ● స్థానిక సంస్థల ఎన్నికలపై శ్రేణులకు దిశానిర్దేశం





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో భారతీయ జనతా పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయడమే లక్ష్యంగా నూతన మండల కార్యవర్గం సమర్థవంతంగా పనిచేయాలని బీజేపీ కర్నూలు జిల్లా నాయకత్వం పిలుపునిచ్చింది. పాణ్యం నియోజకవర్గం పరిధిలోని కల్లూరు అర్బన్--2 మండల సంస్థాగత సమావేశం మండల అధ్యక్షులు



ఉలిందకొండ రవి అధ్యక్షతన, మండల ఇన్‌ఛార్జ్ మరియు రాయలసీమ మైనారిటీ మోర్చా ఇన్‌ఛార్జ్ హవిలన్ బాబు ఆధ్వర్యంలో నిర్వహించారు.

ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన బీజేపీ కర్నూలు జిల్లా అధ్యక్షులు అక్కమ్మ తోట రామకృష్ణ మాట్లాడుతూ.. పార్టీ చేపడుతున్న ప్రజాహిత కార్యక్రమాలను ప్రతి గడపకూ తీసుకెళ్లాలని సూచించారు. బూత్ స్థాయి ఏజెంట్లు (దీూా--2) అత్యంత బాధ్యతాయుతంగా పనిచేసి పార్టీ పటిష్టతకు పునాదిగా నిలవాలని దిశానిర్దేశం చేశారు. బీజేపీ కర్నూలు జిల్లా ఇన్‌ఛార్జ్, రాష్ట్ర కార్యదర్శి సంధిరెడ్డి శ్రీనివాసులు మాట్లాడుతూ.. మండల స్థాయిలో పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేసుకోవడంతో పాటు క్రమం తప్పకుండా మండల కార్యవర్గ సమావేశాలు నిర్వహించాలని స్పష్టం చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని కార్యాచరణ రూపొందించుకోవాలని, పార్టీ విధివిధానాలకు అనుగుణంగా నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి ఎస్. గీతా మాధురి రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు నాగేశ్వరరావు, మాలతి, మండల ప్రధాన కార్యదర్శులు యుగంధర్, అయ్యన్న, మండల కార్యదర్శులు శివలింగం, రమేష్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి కొట్టే చెన్నయ్య, జిల్లా కార్యదర్శి రామ్మోహన్ రెడ్డి పాల్గొన్నారు. అలాగే సీనియర్ నాయకులు డి. మద్దిలేటి రెడ్డి, సి. రామకృష్ణ, శేషన్న, నాగరాజు యాదవ్, శ్రీనివాస్ రెడ్డి, మదన్ మోహన్ ఆచారి, శరభయ్య ఆచారి, వీరప్ప, జిల్లా కార్యవర్గ సభ్యులు రవితేజ, వర్మ యాదవ్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు వావిలాల మహేష్ తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైసీపీకిరైతులపై ప్రేమ,చిత్తశుద్ధి ఉంటే దేవుడి దగ్గరికి వెళ్లి ధర్నాలు చేయండి

ఆళ్లగడ్డ ఎమ్మెల్యే, భూమా అఖిల ప్రియ.



దొర్నిపాడు,సెప్టెంబర్:04, పల్లె వెలుగున్యూస్ ఎల్నినో ప్రభావంతో ప్రస్తుతం నెలకొన్న వర్షాభావ పరిస్థితుల నేప థ్యంలో నీటి కొరత ఉంది అని తెలిసి కూడా వైసిపి నాయకులు పగటివేష గాండ్ల వలెమాట్లాడుతూ ధర్నాలు చేయడంవిడ్డూరంగాఉందని ఎమ్మెల్యే అఖిలప్రియ అన్నారు,ఈ సందర్భంగ ఆమె మాట్లాడుతువైసిపినాయకులకురైతులపై ప్రేమ చిత్తశుద్ధిఉంటే దేవుడి దగ్గరికి వెళ్లి వైసిపి నాయకులుధర్నాలురాస్తారోకోలుచేసివరణదేవుని కరుణ ప్రజలపై చూపేలాచేస్తేఅందుకుమేముకూడాసహకరిస్తామని ఆమెఅన్నారు 16వ బ్లాక్ నుంచి నీటిని విడుదల చేసేటట్లు ఆమె తెలిపారు, 16 లకు వద్ద ఆరడుగుల నీళ్లు 24 బ్లాక్ వద్ద మూడు అడుగులు ఈ విధంగా 27వరకునీటినిపారిస్తామన్నారు,నీటి విడుదలకు సహకరించిన ముఖ్యమంత్రికలెక్టరకుధన్యవాదాలుతెలుపుతున్నాను అన్నారుమూడు నెలల నుండి వానలు లేవని ప్రభుత్వాలు హెచ్చరిస్తున్న వైసిపివారురైతులనురాజకీయాలకువాడుకుంటూరైతులనుముందరపెట్టుకొనిరాజకీయంచూస్తుంటేవారికిచిత్తశుద్ధిలేదనిఅర్థమవుతుందన్నారు, గత ప్రభుత్వంలో రైతులుగంగుల కుటుంబాన్ని నీళ్లు అడిగితే ఆకాశం వైపు చూపించారు, అదే నా గడప తొక్కిన రైతు లతో కలిసి కలెక్టర్ తో మాట్లాడి నీళు తెప్పించామని ఆమె అన్నారు రైతుల సమస్యలపై అవగాహన లేని వారుకూడ మాట్లాడే అర్హత వారికి లేదన్నారు, వైసిపి వారు ఎన్ని జన్మలెత్తిన రైతులు మిమ్మల్ని నమ్మే పరిస్థితి తిలో లేరుఅన్నారు, వర్షం లేక కరువు వస్తేముఖ్యమంత్రిచంద్రబాబుబాధ్యులుఅవుతాడా,ఎ ్థానికమండల కేంద్రంలోగలకే.సి కెనాల్ ను సందర్శించిశుక్రవారం కెసిఅధికారులతో కలిసి పరిశీలించారు,తాగునీటి అవసరం నిమిత్తం కె.సి.కెనాల్ కు నీటిని విడుదల చేసినట్లు చెప్పారు.కావున ఎట్టి పరిస్థితు ల్లోనూ నీటిని వృథా కాకుండా పంట సాగుకు మళ్ళించకుండా తగు చర్యలుతీసుకోవాల ఇరిగేషన్ అధికారులను కోరారు కేనాల్ ద్వారా వస్తున్న నీటిని వచ్చే ఏడాది జూన్ వరకు నీరు నిలవ ఉండేలా ఆయా గ్రామీణ ప్రాంతాలలో ఉన్న చెరువులు, బావుల్లో నీరునింపాలని
అధికారులకుఆదేశించారు,అందుకు ప్రజలు కూడా సహక రించాలని కోరారు,ఒకవేళ సకాలంలో వర్షాలు కురిసి నట్లయితే అప్పటి పరిస్థితులను బట్టిపంటల సాగు నీటిని వినియోగం పై ఆలోచిస్తామని ఎమ్మెల్యే తెలిపారు.ఎల్నినో ప్రభావంతో గ్రామాల్లో నీటి ఎద్దడి తలెత్తకుండా చేతి పంపు బోర్ల కు మరమ్మతులు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కే . సి.కెనాల్ ఏ.ఈ.రంగా రెడ్డి, మండల టిడిపి నాయకులు దొర్నిపాడు సొసైటీ చైర్మన్,సిద్ది సత్యం,కే.సి.కెనాల్ డిస్ట్రిబ్యూటరి చైర్మెన్, ఏర్వ ప్రసాద్ రెడ్డి, కే.సి. కెనాల్ వైస్ చైర్మన్,లింగుట్ల వెంకట నాయుడు, నాయన గారి శీను,మాజీ సర్పంచ్,లు సిద్ది నారాయణ, జాఫర్ రెడ్డి,పాదం శ్రీను,పవణ్ కుమార్ రెడ్డి, కొండాపురం టిడిపినాయకుడు శివకుమార్ రెడ్డి
జిల్లాసుబ్బరాయుడుమహేశ్వం
రెడ్డిదయానందరావు,బాబయ్య,శ్రీనుజగదీశ్వరెడ్డి,తదితరులు పాల్గొన్నారు,

## అంగన్వాడిఆయాలనియామకాలకు దరఖాస్తు చేసుకోండి

దొర్నిపాడు సెప్టెంబర్ 4 పల్లె వెలుగు న్యూస్ దొర్నిపాడు మండలంలోని చాకరాజువేముల, అర్జునాపురం దొర్నిపాడు, గ్రామాలలో గల అంగనవాడి కేంద్రాల యందు ఖాళీగఉన్నఆయాలనియామకాలకుదరఖాస్తులుచేసుకోవాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ ప్రభాకరమ్మ తెలిపారు, ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దరఖాస్తు చేసుకునేమహిళా అభ్యర్థులు 1 ,7, 2026 నాటికి 21 సంవత్సరం నుండి 35 సంవత్సరా లు పూర్తయినవారై ఉండాలన్నారు, అదేవిధంగా 10వ తరగతిపూర్తి అయిన వారు లేనిచో ఎక్కువ చదివిన వారు అర్హులు అన్నారు, స్థానిక నివాసం తో పాటు తప్పనిసరిగా వివాహితురాలై ఉండాలన్నారు ఎస్సీ ఎస్టీ జనవాస ప్రాంతాలలో అభ్యర్థులు 21 సంవత్సరం నిండిన వారు లేనిచో 18 సంవత్సరాలు నిండిన వారిని ఎంపిక చేస్తామన్నారు, దరఖాస్తు చేసుకునే మహిళా అభ్యర్థులు పుట్టిన తేదీ దృవపత్రాలతో పాటు కుల ధ్రువీకరణపత్రము విద్యార్హతవితంతువు అయినచో భర్త మరణ ధ్రువపత్రము 18 సంవత్సరాలు నిండిన పిల్లలు ఉన్నచో వారి ధ్రువపత్రాలు వికలాంగురాలు అయితే పీహెచ్సీ సర్టిఫికెట్ ఆధార్ కార్డు రేషన్ కార్డు మొదలగు ధ్రువ పత్రాలజిరాక్సులను జత చేసి ఈనెల 5వ తేదీ 2026 ఉదయం10:00గంటలనుండి18,తేదీ 2026 సాయంత్రం ఐదు గంటల కు సిడిపిఓ కార్యాలయం నందుపూర్తిచేసినదరఖాస్తుఫారాలనుఅందజేయాలన్నారు,

## నేడు బండి ఆత్మకూరుకు ఎమ్మెల్యే బుడ్డా




బండి ఆత్మకూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 4 : శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి శనివారం బండి ఆత్మకూరు గ్రామంలో పర్యటించనున్నారు. స్థానిక కస్తూరిబా జూనియర్ కళాశాలలో 1.63 లక్షల రూపాయలతో నూతనంగా నిర్మించిన ఐదు కళాశాల భవనాలను ప్రారంభించనున్నట్లు టిడిపి యూనిట్ జాకీర్ ఖాన్, బూత్ కన్వీనర్ అంజాత్ ఖాన్, మహమ్మద్ లు తెలిపారు. కస్తూరిబా బాలికల జూనియర్ కళాశాలలో నూతన భవనాల ఏర్పాటు వల్ల విద్యార్థినులకు ఎంతో వసతి సౌకర్యం ఏర్పడుతుందని వారు తెలిపారు. ప్రారంభోత్సవ కార్యక్రమంలో కార్యకర్తలందరూ పాల్గొనాలని టిడిపి నాయకులు విజ్ఞప్తి చేశారు.

## ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు.

రుద్రవరం. పల్లె వెలుగు : మండల పరిధిలోని హరినగరం గ్రామ సమీపంలో వెలసిన



అహోబిలం ఇస్కాన్ టెంపుల్ లో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు ఘనంగా జరిగాయి. శుక్రవారం నిర్వహించిన ఈ వేడుకలు ఇస్కాన్ అహోబిలం ప్రాజెక్ట్ ఇంచార్జ్ చంద్ర కేశవ దాస్ ఆధ్వర్యంలో జరిగాయి. ఉదయం మంగళహారతి, తొలి దర్శనం మరియు ప్రత్యేక భజనలు, ఉట్ల ఉత్సవం, అన్న ప్రసాద వితరణ, దప్పుల భజన, శ్రీ రాధా గోవిందులకు మహా శంఖాభిషేకం మహా హారతి 108 రకాల మహా నివేదన జన్మాష్టమి మహా ప్రసాద వితరణ, అనేక భక్తి సంకీర్తనలు వైష్ణవ భజన కీర్తనలు, శ్రీ ప్రభుపాద



అభిషేకము, వ్యాస పూజ, ప్రవచనము, మధ్యాహ్నం హారతి, 56 రకాల వంటకాల నివేదన, నందనోత్సవ విందు భోజన వసతులు కల్పించారు. సాయంత్రం అనేక గ్రామాల నుంచి వచ్చిన యువకులకు ఉట్టికొట్టే పోటీని నిర్వహించారు. ఈ పోటీలో గెలుపొందిన యువకులకు నిర్వాహకులు బహుమతులు అందజేశారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల సందర్భంగా నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు భక్తులను అలరించాయి. ఈ ఉత్సవాలకు అనేక గ్రామాల నుంచి వేలాదిగా భక్తులు తరలి వచ్చారు.

## ఉత్తమ ఉపాధ్యాయుడిగా పి.డి. శ్రీనివాసులు



రుద్రవరం: పల్లె వెలుగు : రుద్రవరం ఆదర్శ పాఠశాల మరియు కళాశాల ఫిజికల్ డైరెక్టర్‌గా విధులు నిర్వహిస్తున్న పి.డి. పేరూరు శ్రీనివాసులు ఉత్తమ ఉపాధ్యాయుడిగా(స్కౌట్ మాస్టర్)ఎంపికయ్యారు.

విద్యార్థుల్లో క్రీడా నైపుణ్యాలను వెలికితీస్తూ, వారిని జిల్లా, రాష్ట్ర స్థాయి పోటీలకు తీర్చిదిద్దడంలో శ్రీనివాసులు విశేష కృషి చేస్తున్నారు. విద్యార్థులలో క్రమశిక్షణ, క్రీడాస్ఫూర్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందించడంతో పాటు పాఠశాల క్రీడా ప్రతిభను ఉన్నత స్థాయికి తీసుకెళ్లడంలో ఆయన అందించిన సేవలను గుర్తిస్తూ ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపిక చేశారు. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఉన్నతాధికారుల చేతుల మీదుగా పి .శ్రీనివాసులకు ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం అందజేయనున్నారు. ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన పి.డి. పేరూరు శ్రీనివాసులకు పాఠశాల ప్రిన్సిపాల్ సంగెపు నాగేశ్వర రావు, ఉపాధ్యాయులు, సిబ్బంది, ఆలమూరు గ్రామ పెద్దలు, స్నేహితులు మరియు విద్యాభిమానులు హృదయపూర్వక అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు.

## కింగ్స్ మండి హౌస్ ప్రారంభించిన సిద్ధార్థ నాయుడు.

### కింగ్స్ మండి హౌస్ హోటల్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించిన టిడిపి యువ నాయకులు సిద్ధార్థ నాయుడు.




ఆదోని (పల్లె వెలుగు): ఆదోని పట్టణంలోని ఎమ్మిగనూరు బైపాస్ సమీపంలో నూతనంగా ఏర్పాటు చేసిన కింగ్స్ మండి హౌస్ హోటల్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి హోటల్ నిర్వాహకులు లతీఫ్ అలీ ఆహ్వానం మేరకు టీడీపీ యువ నాయకులు కొంకా సిద్ధార్థ నాయుడు హాజరయ్యారు. ఈ సందర్భంగా సిద్ధార్థ నాయుడు రిబ్బన్ కట్ చేసి హోటల్‌ను ప్రారంభించారు. నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలిపారు.

## విజయకేతన్ జూనియర్ కళాశాలలో ఘనంగా

# కృష్ణాష్టమి వేడుకలు..

పాణ్యం సెప్టెంబర్ 04 పల్లె వెలుగు : మండల కేంద్రంలోని విజయకేతన్ జూనియర్




కళాశాలలో కృష్ణాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ విజయకుమార్ రెడ్డి, ప్రిన్సిపల్ ధూపాటి మురళీధర చౌదరి పాల్గొన్నారు.కృష్ణాష్టమి సందర్భంగా విద్యార్థుల ఆధ్వర్యంలో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.ఈ సందర్భంగా ప్రిన్సిపల్ ధూపాటి మురళీధర చౌదరి మాట్లాడుతూ, శ్రీకృష్ణుని జీవితం, ఆయన బోధనలు నేటి సమాజానికి ఎంతో స్ఫూర్తిదాయకమని తెలిపారు. విద్యార్థులు శ్రీకృష్ణుని పట్ల సమాజం చూపిస్తున్న గౌరవాన్ని, ఆయన బోధించిన ధర్మం,సత్యం, కర్తవ్యనిష్ఠ వంటి విలువలను తెలుసుకుని జీవితంలో ఆచరించాలని సూచించారు.కళాశాల డైరెక్టర్ విజయకుమార్ రెడ్డి మాట్లాడుతూ, విద్యార్థుల్లో భారతీయ సంస్కృతి, సంప్రదాయాల పట్ల అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని అన్నారు. అనంతరం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.కృష్ణాష్టమి వేడుకల్లో కళాశాల అధ్యాపకులు, సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత కు అభినందనలు



పోరుమామిళ్ల, సెప్టెంబర్ 4 ( పల్లె వెలుగు) మండల పరిషత్ ఆదర్శ ప్రాథమిక పాఠశాల(మెయిన్), పోరుమామిళ్ల నందు గతంలో 43 మంది విద్యార్థులు ఉండగా ఈ విద్యా సంవత్సరం పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయ బృందం ప్రత్యేక క్యాంపెన్ ఏర్పాటు చేసి విద్యార్థుల సంఖ్యను 85కు పెంచడం జరిగింది. అంతేకాకుండా తను పనిచేసినటువంటి కలసపాడు మండలం రాజుపాలెం, ఓబులవారిపల్లి మండలం పాపిరెడ్డి పల్లె గ్రామాలలోని పాఠశాలలో అత్యవసరమైనటువంటి మౌలిక వసతులను సొంత నిధులు సుమారు 150000, మరియు ?200000 దాతల సహాయంతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. విద్యార్థులను చక్కగా విద్యలో తీర్చిదిద్దుటలో భాగంగా, పోరుమామిళ్ల మెయిన్ పాఠశాలలో పనిచేయుచున్న ఉపాధ్యాయుడు చిన్నపురెడ్డి వెంకటరెడ్డి తన సొంత నిధులతో తమ పాఠశాలలో ఐదవ తరగతి చదువుతున్న 20మంది విద్యార్థిని విద్యార్థులను పోటీ పరీక్షలకు సన్నద్ధం చేయడం కోసం తమ పాఠశాలలోని విద్యార్థులకు నవోదయ పరీక్షలకు శిక్షణ ఇస్తూ ఉచితంగా నవోదయ పరీక్షల మెటీరియల్ ను అందించడం జరిగింది . అంతేకాకుండా అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరిగింది. పైన పేర్కొన్న సేవలకు గా ను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు చిన్నపురెడ్డి వెంకటరెడ్డి ఎన్నిక కావడం జరిగింది. సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు మండల ఉపాధ్యాయులు ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.

## కామేశ్వరి అమ్మవారికి గాజులతో అలంకారం



మహానంది, పల్లె వెలుగు మహానంది పుణ్యక్షేత్రంలో శ్రీ కామేశ్వరి అమ్మవారుగాజుల అలంకారంలో భక్తులకు దర్శనం ఇచ్చారు.శ్రావణమాసం నాలుగవ శుక్రవారాన్ని పురస్కరించుకొని అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో శ్రీనివాస రెడ్డి ఆధ్వర్యంలో లోకకళ్యాణార్థం పదిహేను వేల గాజులతో అమ్మవారిని విశేషంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. క్షేత్రానికి అధిక



సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు.

# ఉద్యోగులు, ఉపాధ్యాయులు,

## పెన్షనర్లు, కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి: ఏపీఎన్జీవోస్

బద్వేల్, సెప్టెంబర్ 4 ( పల్లె వెలుగు):ఉద్యోగులు,




ఉపాధ్యాయులు, పెన్షనర్లు, కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఏపీఎన్జీవోస్ బద్వేల్ తాలూకా అధ్యక్షుడు టి. నరసింహారెడ్డి కోరారు. రాష్ట్ర అధ్యక్షుడు, జేఏసీ చైర్మన్ ఆలపాటి విద్యాసాగర్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డి. రమణ, కడప జిల్లా అధ్యక్షుడు, జేఏసీ చైర్మన్ బలపనూరు శ్రీనివాసులు, కార్యదర్శి నిత్యపూజయ్య ఆదేశాల మేరకు బద్వేల్ తాలూకా అధ్యక్షుడు టి. నరసింహారెడ్డి, కార్యదర్శి వి. శివరామిరెడ్డి ఆధ్వర్యంలో ఈసీ సమావేశం



నిర్వహించారు.

ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగులకు రావాల్సిన పెండింగ్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. పీఆర్సీని వెంటనే నియమించి, 30 శాతం ఐఆర్ విడుదల చేయాలని కోరారు. గత ఐదేళ్లుగా పెండింగ్‌లో ఉన్న సరెండర్ లీవ్ బకాయిలను కూడా వెంటనే చెల్లించాలని ప్రభుత్వాన్ని కోరారు.

గత ప్రభుత్వం మిగిల్చిన బకాయిలను ప్రస్తుత ప్రభుత్వం దశలవారీగా పరిష్కరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఉద్యోగుల సంక్షేమాన్ని కూడా దృష్టిలో ఉంచుకుని మిగిలిన సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని కోరారు. కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుత ప్రభుత్వం మహిళా ఉద్యోగులకు అదనంగా ఐదు రోజుల క్యాజువల్ లీవ్, వయోపరిమితితో సంబంధం లేకుండా చైల్డ్ కేర్ లీవ్ వంటి సౌకర్యాలు కల్పించడంతో పాటు కార్పొరేట్, ఎయిడెడ్ కాలేజీల సిబ్బంది పదవీ విరమణ వయస్సును 60 నుంచి 62 సంవత్సరాలకు పెంచడం, కొంత మేర పాత బకాయిలను విడుదల చేయడం వంటి చర్యలు చేపట్టిందని తెలిపారు. ఇందుకు ముఖ్యమంత్రికి ధన్యవాదాలు తెలుపుతూ, మిగిలిన సమస్యలను కూడా త్వరగా పరిష్కరించాలని కోరారు.

ఈ సమావేశంలో వైస్ ప్రెసిడెంట్ బి. యంగయ్య, పి. మధుసూదన్‌రెడ్డి, టి.ఎన్.వి. కృష్ణప్రసాద్, కె. వెంకటమ్మ, వి. జనార్దన్, వి. సుబ్బారెడ్డి, బి.వి. రమణ, కె. వెంకటసుబ్బయ్య, లక్ష్మీ నరసమ్మ, నాగమ్మ, ఎస్.కె. ఖరీమున్, ఉమాదేవి తదితరులతో పాటు బద్వేల్ తాలూకాలోని వివిధ ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

# ఊరు మెచ్చిన ఉపాధ్యాయుడు...ఖాసీం వల్లి

కాశినాయన సెప్టెంబర్ 4 ( పల్లె వెలుగు ): ఉపాధ్యాయుడు అంటే కేవలం పాఠాలు చెప్పే వ్యక్తి




కాదు... విద్యార్థి జీవితానికి దిశానిర్దేశం చేసే మార్గదర్శి. పుస్తకాల్లోని అక్షరాలకు జీవం పోసి, పిల్లలలోని ప్రతిభను గుర్తించి, వారి భవిష్యత్తుకు బాటలు వేసే నిజమైన గురువు సమాజానికి ఎప్పటికీ ఆదర్శంగా నిలుస్తాడు. అలాంటి ఉపాధ్యాయుల్లో ఒకరుగా నిలుస్తున్నారు ఎస్. ఖాసీం వల్లి.వై. ఎస్సార్ కడప జిల్లా,కాశినాయన మండలం, మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాల, బాలాయ పల్లె పాఠశాలలో సెకండరీ గ్రేడు ఉపాధ్యాయునిగా విధులు నిర్వహిస్తూ, విద్యార్థుల అభ్యున్నతిని తన బాధ్యతగా భావించి నిరంతరం కృషి చేస్తున్నారు. బోధన అంటే కేవలం పాఠ్యాంశాలను పూర్తి చేయడం మాత్రమే కాదని, ప్రతి విద్యార్థిలో ఉన్న ప్రత్యేక ప్రతిభను వెలికితీసి వారికి ఆత్మవిశ్వాసాన్ని అందించడమే నిజమైన విద్య అని ఆయన నమ్మకం.

విద్యార్థులతో స్నేహపూర్వకంగా మెలుగుతూ, వారికి అర్థమయ్యే రీతిలో బోధించడం ద్వారా విద్యపై ఆసక్తిని పెంపొందించేందుకు ఆయన చేస్తున్న కృషి అభినందనీయం. పాఠశాల గోడలకే విద్యను పరిమితం చేయకుండా, విద్య ద్వారా సమాజంలో మార్పు తీసుకురావాలనే సంకల్పంతో ఆయన ముందుకు సాగుతున్నారు.

సమాజంలో విద్య యొక్క ప్రాముఖ్యతను చాటిచెప్పడంలో, పిల్లల్లో చదువుపై ఆసక్తిని పెంపొందించడంలో,పుస్తక పఠనాన్ని ప్రోత్సహించడంలో ఆయన చేస్తున్న గ్రంథాలయ సేవలు ప్రత్యేక గుర్తింపును తెచ్చిపెట్టాయి. అందుకే ఆయనను ప్రేమగా, గౌరవంగా పలువురు "ఊరు మెచ్చిన ఉపాధ్యాయుడు" అని అభివర్ణిస్తున్నారు.

తన సేవలకు గుర్తింపుగా 2023 లో జిల్లా గ్రంథాలయ సంస్థచే బెస్ట్ టీచర్ అవార్డు, 2024 సంవత్సరానికి గాను డా. సర్వేపల్లి రాధాకృష్ణన్ జాతీయ పురస్కారం,2025 సంవత్సరానికి గాను జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు అందుకోవడం ఆయన విద్యారంగ పట్ల చూపుతున్న అంకితభావానికి నిదర్శనం. అయితే అవార్డులు, సన్మానాల కంటే విద్యార్థుల విజయం మరియు వారి జీవితాల్లో వచ్చే సానుకూల మార్పే నిజమైన పురస్కారమని ఆయన నమ్మకం.

ఈ ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా ఎస్.ఖాసీం వల్లి వంటి అంకితభావం కలిగిన ఉపాధ్యాయులను స్మరించుకోవడం, వారి సేవలను అభినందించడం సమాజం బాధ్యత.

"అక్షరాలను ప్రేమించు... పేదరికాన్ని ఓడించు... నీ లక్ష్యాన్ని సాధించు."అనే మోటో తో ముందుకు వెళుతున్న ఖాసీం వల్లి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మండలం లోని పలువురు ఉపాధ్యాయులు, గ్రామస్తులు కోరుకుంటున్నారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం అక్షర యజ్ఞం చేస్తున్న ఆదర్శ ఉపాధ్యాయుడు ఖాసీం వల్లి అని పలు ఉపాధ్యాయ సంఘ నాయకులు కొనియాడుతున్నారు.

ఉపాధ్యాయ దినోత్సవ శుభాకాంక్షలు -- సెప్టెంబర్ 5, 2026

## పోతురాజు సహిత గంగమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠలో మాజీ ప్రభుత్వ సలహాదారు నాగార్జున రెడ్డి

పోరుమామిళ్ల, సెప్టెంబర్ 4 ( పల్లె వెలుగు):



బద్వేల్ నియోజకవర్గం, అక్కలరెడ్డిపల్లి గ్రామంలో శ్రీ పోతురాజు సహిత శ్రీ గంగమ్మ దేవత విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. గ్రామస్తుల ప్రత్యేక ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి మాజీ ప్రభుత్వ సలహాదారు పోతిరెడ్డి నాగార్జున రెడ్డి హాజరయ్యారు. ఆలయానికి విచ్చేసిన ఆయనకు అర్చకులు, పురోహితులు స్వాగతం పలికి, పూలమాలలు వేసి ఆశీర్వచనాలు అందించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ ప్రజలతో ఆయన మాట్లాడారు.

?ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ --- ఈ ప్రాంతం కరువు పీడిత ప్రాంతం కావడంతోనే గ్రామస్తులంతా కలిసి ఇక్కడ గంగమ్మ దేవత ఆలయాన్ని నిర్మించుకున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో సమృద్ధిగా వర్షాలు కురిసి, భూగర్భ జలాలు పెరగాలని గంగమ్మ తల్లిని ప్రార్థించినట్లు ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు తెలిపారు. అనంతరం ఈ ప్రాంత నీటి సమస్యలపై నాగార్జున రెడ్డి స్పందిస్తూ... వెలుగొండ ప్రాజెక్టు ద్వారా బద్వేల్ నియోజకవర్గానికి దాదాపు 40 వేల ఎకరాలకు సాగునీరు అందాల్సి ఉందన్నారు. అయితే ఇప్పటివరకు దానికి సంబంధించిన భూసేకరణగానీ, కాలువల పనులుగానీ ప్రారంభం కాకపోవడం విచారకరమన్నారు. ఈ ప్రాంతం భౌగోళికంగా ఎగువన ఉండటం వల్ల తెలుగుగంగ నీరు ఇక్కడికి చేరుకోలేకపోయిందని విశ్లేషించారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తయి నీరు వస్తేనే ఈ ప్రాంత తాగు, సాగునీటి సమస్యలకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఆకాంక్షించారు.

?ఈ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవంలో భాగంగా గత మూడు రోజులుగా భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వందలాది మంది భక్తులు తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొని అమ్మవారి తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## పోరుమామిళ్లలో శ్రీ అభయాంజనేయస్వామి దేవస్థాన ప్రతిష్ఠా మహోత్సవాలు

పోరుమామిళ్ల, సెప్టెంబర్ 4:(పల్లె వెలుగు ) కడప జిల్లా పోరుమామిళ్ల పట్టణంలోని మల్లకతవ వద్ద గల ప్రసిద్ధ శ్రీ అభయాంజనేయస్వామి దేవస్థానంలో నూతన ధ్వజములు, శ్రీ గణపతి-- నాగదేవతల ప్రతిష్ఠతో పాటు శ్రీ సీతారామ లక్ష్మణ హనుమత్ సమేత ఉత్సవమూర్తుల సంప్రోక్షణ కార్యక్రమాలు సెప్టెంబర్ 5 నుంచి 7వ తేదీ వరకు ఘనంగా నిర్వహించనున్నారు.

మూడు రోజుల పాటు ప్రత్యేక పూజలు, హోమాలు, అభిషేకాలు, పారాయణాలు నిర్వహించనున్నారు. సెప్టెంబర్ 7న ఉదయం యంత్ర, విగ్రహ, ధ్వజ, ప్రాణ ప్రతిష్ఠ కార్యక్రమాలు, అనంతరం ఉత్సవమూర్తుల కల్యాణం నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం 3 గంటలకు గ్రామోత్సవం జరగనుంది.

ప్రతిష్ఠా మహోత్సవంలో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని ఆలయ నిర్వాహకులు కోరారు. మహోత్సవం సందర్భంగా భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు.



# కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంత ప్రజలకు రైతులకు శుభవార్త.

**● ఆలూరు ఆదోని మంత్రాలయం నియోజకవర్గంలో 80 వేల ఎకరాలకు సాగునీరు. ● 196 గ్రామాలకు త్రాగునీళ్లు అందబోతున్నాయి. ● ఏపీ స్టేట్ కురుబ కురుమ కార్పొరేషన్ చైర్మన్ మాన్వి దేవేంద్రప్ప.**

ఆదోని (పల్లె వెలుగు): రాయలసీమలో కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంతమైన ఆలూరు ఆదోని మంత్రాలయం నియోజకవర్గాలు కరువు ప్రాంతాలుగా మిగిలిపోయాయి ఈ మూడు ప్రాంతాలకు జీవనాడిగా వేరావతి ప్రాజెక్టును నిర్మిస్తే రైతులకు తాగునీటి మరియు ప్రజలకు తాగునీరు ఆలుతాయని విజనరి నాయకుడు చంద్రబాబు నాయుడు 2019లో ఈ వేదవతి ప్రాజెక్టును పరిశీలించి అప్పట్లో దీన్ని అంచన విలువ 1799.80 ఉంది కానీ 2019 జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన తర్వాత వేదవతి ప్రాజెక్టును వదిలేసి ప్రజలకు రైతులకు అన్యాయం చేసినారు కానీ 2024 కూటమి ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చిత్తశుద్ధితో రైతులకు ప్రతి ఎకరాకు నీళ్ల అందించేలా కార్యకలాపను మంత్రిగా పనిచేసిన వైసిపి ఎమ్మెల్యే ఆలూరు



ప్రాంత ప్రజలను రైతులను మర్చిపోయినారు అంతేకాదు ఆదోని మరియు మంత్రాలయం నియోజకవర్గాల ఎమ్మెల్యేలు ఓటు కోసం ప్రజలను ఆడుకున్నారు ప్రాంత అభివృద్ధి కోసం ప్రజల సంక్షేమం కోసం ఎప్పుడు పనిచేసిన గతే లేదు కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ప్రజలకు ముఖ్యంగా రైతులకు ఏ తీర్చిదిద్దుతున్నారు అందులో భాగంగా కర్నూలు పశ్చిమ ప్రాంతంలో ప్రవహిస్తున్న వేదవతి నదికి ప్రాజెక్ట్ నిర్మిస్తే రైతులకు 80 ఎకరాలకు త్రాగునీరు అందుతాయని మరియు 196 గ్రామాలకు తాగునీళ్లు అందుతాయని భావించి ఈ వేదవతి ప్రాజెక్టును నిర్మించి ఎత్తిపోతల ద్వారా నీరు అందుతాయని ఈ ప్రాజెక్టుకు మళ్ళీ పచ్చ జెండా ఉపినారు 1942.80 కోట్లతో వేదవతి ప్రాజెక్టుకు ఖర్చు పెట్టనున్నారు ఈ వేదవతి ప్రాజెక్టు పూర్తయితే కర్నూలు జిల్లా పశ్చిమ ప్రాంత రైతులకు ప్రజలతో మేలు జరుగుతుంది పది సంవత్సరం రెండుసార్లు ఎమ్మెల్యేగా గెలిచి ఒకసారి కష్టాలు లేకుండా ఆంధ్రప్రదేశ్ మొత్తంలో ఎక్కడ నీళ్ల సముద్రంలో కలవకుండా ప్రాజెక్టులు నిర్మిస్తున్నారు అందులో భాగంగా కర్నూలు పశ్చిమ ప్రాంతంలో ఉన్న ఆలూరు ఆదోని మంత్రాలయం నియోజకవర్గం లో వేదవతి నది కింద ప్రాజెక్టు నిర్మిస్తే అక్కడున్న రైతులకు మరియు ప్రజలకు ఎంతో మేలు జరుగుతుంది వలసలు పోకుండా భూమిని నమ్ముకొని ఉంటారు అని సంకల్పం పట్టినారు మన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కర్నూల్ పశ్చిమ ప్రాంత ప్రజల తరపున మరియు రైతుల తరఫున కృతజ్ఞతలు తెలుపుతున్నాము.

# అక్రిడిటేషన్ల పేరుతో ఆధిపత్య ధోరణి హేయం

**ఏపీజేపీఎస్ పోరాటానికి 'యుజెఎఫ్' సంపూర్ణ మద్దతు**

**జర్నలిస్టుల ఐక్యతను దెబ్బతీస్తే సహించేది లేదు: యుజెఎఫ్ నేతలు**





పల్లె వెలుగు కర్నూలు బ్యూరో జర్నలిస్టుల అక్రిడిటేషన్ల పేరుతో కొందరు వ్యక్తులు ఆధిపత్య ధోరణిని ప్రదర్శించడం, దుష్ప్రచారం చేయడం తీవ్రంగా ఖండించదగ్గ విషయమని యునైటెడ్ జర్నలిస్ట్ ఫోరం (యుజెఎఫ్) పేర్కొంది. నంద్యాల జిల్లా డోన్‌లో జరుగుతున్న ఈ వ్యవహారంపై ఆంధ్రప్రదేశ్ జర్నలిస్టుల ప్రొటెక్షన్ సొసైటీ (ఏపీజేపీఎస్) డోన్ డీఎస్పీకి ఫిర్యాదు చేయడాన్ని స్వాగతిస్తూ, వారి కార్యాచరణకు యుజెఎఫ్ సంపూర్ణ మద్దతు ప్రకటించింది.

ఈ మేరకు యుజెఎఫ్ వ్యవస్థాపక అధ్యక్షుడు నీలం సత్యనారాయణ, గౌరవాధ్యక్షుడు పి. యూసుఫ్ ఖాన్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. జర్నలిజం అనేది ప్రజా సమస్యలను వెలుగులోకి తెస్తూ ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా నిలవాల్సిన పవిత్ర వృత్తి అని, అంతే తప్ప రాజకీయ పార్టీల ప్రచార వేదిక కాదని వారు స్పష్టం చేశారు. కేంద్ర సమాచార, ప్రసార శాఖ అనుమతులు కలిగిన ప్రతి మీడియా సంస్థకు జర్నలిజం చేసే పూర్తి అర్హత ఉంటుందని గుర్తుచేశారు. కొందరు స్వార్థపరులు తమ సంకుచిత ప్రయోజనాల కోసం జర్నలిస్టుల మధ్య విభేదాలు సృష్టిస్తూ, ఐక్యతను చీల్చే కుట్రలు పన్నుతున్నారని ఆరోపించారు. ఇలాంటి కుట్రలను యావత్ జర్నలిస్టు సమాజం ఐక్యంగా తిప్పికొడుతుందని హెచ్చరించారు. అక్రిడిటేషన్ల వ్యవహారంలో ఆధిపత్య పోకడలపై గళమెత్తి పోలీసు అధికారులను ఆశ్రయించిన ఏపీజేపీఎస్ నిర్ణయం అభినందనీయమని కొనియాడారు. జర్నలిస్టుల హక్కులు, సంక్షేమం కోసం చిత్తశుద్ధితో పోరాడే సంఘాలకు యుజెఎఫ్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని వారు స్పష్టం చేశారు.

# జోనల్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ విజేత ఆత్మకూరు బాక్సింగ్ అకాడమీ.

**● ద్వితీయ స్థానం సాధించిన బనగానపల్లి బాక్సింగ్ జట్టు. ● క్రమశిక్షణ తో కూడిన నిరంతర సాధన క్రీడా విజయాలకు మార్గం: నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ.**

పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో. నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్థానిక మధుమణి ఆసుపత్రి ఆడిటోరియంలో నిర్వహించిన ఇంటర్ జోనల్ బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీల లో విజేతలుగా ప్రథమ స్థానంలో ఆత్మకూరు బాక్సింగ్ అకాడమీ, అకాడమీ నిలిచి ట్రోఫీలు అందుకున్నారు.

బహుమతి ప్రధానోత్సవం లో నంద్యాల జిల్లా బాక్సింగ్ అసోసియేషన్ చైర్మన్ డాక్టర్ రవి కృష్ణ, లీగల్ అడ్వైజర్ ఆలీ హుస్సేన్ అతిథులుగా పాల్గొని విజేతలకు ట్రోఫీలు, పతకాలు అందజేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ క్రమశిక్షణ తో కూడిన నిరంతర సాధన క్రీడా విజయాలకు ఏకైక మార్గం అన్నారు. నంద్యాలలో బాక్సింగ్ శిక్షణ శిబిరాలు, రాష్ట్రస్థాయి బాక్సింగ్ ఛాంపియన్ షిప్ పోటీలు నిర్వహిస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి లోకేష్ క్రీడలను విశేషంగా ప్రోత్సహిస్తున్నారని, అమరావతి ఛాంపియన్ షిప్ పోటీలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా నిర్వహించారని ధన్యవాదాలు తెలిపారు. అమరావతి ఛాంపియన్ షిప్ పోటీలలో నంద్యాల జిల్లా బాక్సింగ్ జట్టు రాష్ట్రంలో మూడవ స్థానం సాధించిందని గుర్తు చేశారు.

వ్యక్తిగత విజేతలు:
ఏలైట్ ఫైట్ విన్నర్
బెస్ట్ బాక్సర్ అవార్డు
లక్ష్మి దీపక్ సాధించారు. యు-12 బాలుర యు-14 బాలికల విభాగంలో





శృతి గోల్డ్ మెడల్
అనన్య రెడ్డి సిల్వర్
జెరూష బ్రాంజ్ మెడల్ ,
యు-16 బాలుర
జె. మహమ్మద్ గౌస్ గోల్డ్ మెడల్
ఫైజానులా సిల్వర్ మెడల్
మహేష్ బ్రాంజ్ మెడల్ ,
యు-16 బాలికల విభాగంలో
దేవి గోల్డ్ మెడల్
పూజిత సిల్వర్ మెడల్
సుచరిత బ్రాంజ్ మెడల్ ,
విభాగంలో లో
సుమంత్ గోల్డ్ మెడల్
ఫయాజ్ సిల్వర్ మెడల్
గోపి రెడ్డి బ్రంజ్ మెడల్ ,
బాలికల విభాగంలో
ప్రణతి గోల్డ్ మెడల్
వైష్ణవి సిల్వర్ మెడల్
గోవిందామా భాయ్ బ్రాంజ్ మెడల్ ,
యు-14 బాలుర విభాగంలో లో
హర్ష గోల్డ్ మెడల్
ముజమిళ్ సిల్వర్ మెడల్
మోక్షిత్ బ్రంజ్ మెడల్ ,
యు-18 బాలుర విభాగంలో ధనుష్ గోల్డ్ మెడల్
మొహమ్మద్ అలీ సిల్వర్ మెడల్
హర్ష బ్రంజ్ మెడల్ ,
అండర్ 20 బాలుర విభాగంలో యుగంధర్ గోల్డ్ మెడల్
తిరుమలేష్ సిల్వర్ మెడల్
శంకర్ బ్రంజ్ మెడల్ ,
సీనియర్ విభాగంలో
చిరంజీవి గోల్డ్ మెడల్
శంకర్ సిల్వర్ మెడల్
సుజ్ఞాన్ బ్రంజ్ మెడల్ సాధించారు.

# కొలిమిగుండ్లలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు

**ప్రత్యేక పూజల్లో పాల్గొన్న శ్రీమతి బీసీ ఇందిరమ్మ**

కొలిమిగుండ్ల (పల్లె వెలుగు న్యూస్) రిపోర్టర్ మహేష్ :- కొలిమిగుండ్లలో శ్రీ లలిత



సుందరేశ్వర స్వామి దేవాలయంలో శ్రీకృష్ణ జన్మాష్టమి పర్వదినాన్ని పురస్కరించుకొని కొలిమిగుండ్లలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక శివాలయం ఆలయంలో నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమాలకు రాష్ట్ర మంత్రివర్యులు బీసీ జనార్దన్ రెడ్డి సతీమణి శ్రీమతి బీసీ ఇందిరమ్మ హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీమతి బీసీ ఇందిరమ్మ శ్రీకృష్ణ విగ్రహానికి పూలమాల వేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఆశీస్సులు తీసుకొని భక్తులతో కలిసి శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, భక్తి కార్యక్రమాలు నిర్వహించడంతో ఆలయ ప్రాంగణం ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు, సభ్యులు, స్థానిక ప్రజలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని, శ్రీకృష్ణ, స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా శ్రీమతి బీసీ ఇందిరమ్మ ప్రజలకు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలిపారు. శ్రీకృష్ణుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు.

# వెంకటగిరి గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారం

**ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి**

పల్లెవెలుగు బేతంచెర్ల సెప్టెంబర్ 04:-- మండల పరిధిలోని వెంకటగిరి గ్రామంలో



తాగునీటి సమస్యను పరిష్కరించినట్లు ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డి శుక్రవారం తెలిపారు. గ్రామ సమీపంలో గోరుకల్లు రిజర్వాయర్ స్టోరేజ్ ట్యాంకు ఉన్నప్పటికీ, అక్కడి నుంచి గ్రామంలోని ఓవర్‌హెడ్ ట్యాంక్ వరకు పైప్‌లైన్ లేకపోవడంతో తాగునీటి సమస్య ఏర్పడేది. గ్రామస్తుల సమస్యను తెలుసుకున్న ఎంపీపీ మండల నిధుల నుంచి రూ.5 లక్షలు కేటాయించి పైప్‌లైన్, మోటారు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేయించారు.

దీంతో గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారం కావడంతో గ్రామస్తులు ఎంపీపీ బుగ్గన నాగభూషణం రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

# టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ కి

**జన్మదిన శుభాకాంక్షలు,,,,,**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 4 ఎమ్మిగనూరు టౌన్ శిల్పా ఎస్టేట్ తన స్వగృహం నందు తెలుగుదేశం పార్టీ (టీడీపీ) కర్నూలు జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల.చంద్రశేఖర్ జన్మదినాన్ని పురస్కరించుకుని హ్యూమన్ రైట్స్ రాష్ట్ర సెక్రెటరీ టి.అంజినయ్య ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలియజేస్తూ, కర్నూలు జిల్లాలో ఉన్న ప్రజల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమిస్తూ,మరీ ముఖ్యంగా ఎమ్మిగనూరు నియోజకవర్గ ప్రజల్లో, నందమూరి అభిమానుల్లో తనకంటూ మంచి గుర్తింపు, ల్యాండ్ మార్క్ క్రియేట్ తెచ్చుకున్న నాయకుడిగా, అందరికి చేదోడు వాదోడుగా ఉంటూ, టీడీపీ పార్టీ బలోపేతానికి విశేష



సేవలందిస్తున్న శ్రీ బి.చంద్రశేఖర్ అన్న రానున్న రోజుల్లో మరిన్ని విజయాలు సాధించాలని టి.అంజినయ్య ఆకాంక్షించారు. ఆయనకు(భాస్కర్ల చంద్రశేఖర్ అన్నకు)భగవంతుడు సంపూర్ణ ఆయురారోగ్యాలు,అష్టైశ్వర్యాలు మరియు మరెన్నో పార్టీ అధిష్టానం నుంచి మంచి అవకాశాలు, పదవులు,విజయాలు ప్రసాదించాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కర్నూలు జిల్లా వ్యాప్తంగా ఉన్న టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు మరియు హ్యూమన్ రైట్స్ జిల్లా,తాలూకా ప్రతినిధులు, మరియు సూర్య ఉదయం సబ్ ఎడిటర్ బొగ్గుల.సుధాకర్, స్థానిక అడ్వకేట్ కదిరికోట.రమణ, పెద్దమరివీడు గ్రామ టీడీపీ నాయకులు ఎం.రాముడు, టి.గోపాల్ తదితరులు తమ స్వగృహం నందు భాస్కర్ల.చంద్రశేఖర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# కడిమెట్లలో శ్రీకృష్ణ మందిర నిర్మాణానికి శ్రీకారం

**వైయస్ఆర్పి ఇన్చార్జి ఎర్రకోట రాజీవ్ రెడ్డి,,,,,**

ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 4 ఎమ్మిగనూరు మండలంలో కడిమెట్ల గ్రామంలో



నూతన శ్రీకృష్ణ దేవాలయ నిర్మాణానికి నేడు భక్తిశ్రద్ధల మధ్య భూమిపూజ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మిగనూరు నియోజకవర్గ ఇన్చార్జ్ ఎర్రకోట రాజీవ్ రెడ్డి , శ్రీకృష్ణ దేవాలయ నిర్మాణ పనులకు భూమిపూజ చేశారు. గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత పెంపొందించేలా నూతన ఆలయ నిర్మాణానికి శ్రీకారం చుట్టడం సంతోషకరమైన విషయమని ఆయన పేర్కొన్నారు. శ్రీకృష్ణ పరమాత్మ ఆశీస్సులు కడిమెట్ల గ్రామ ప్రజలందరిపై ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గొల్ల కేసన్న , కడిమెట్ల గ్రామ గొల్ల సంఘం పెద్దలు, గ్రామ పెద్దలు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై మంత్రి ఫరూక్ దృష్టి.




పల్లె వెలుగు నంద్యాల జిల్లా బ్యూరో.ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర న్యాయ, మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు. శుక్రవారం నంద్యాలలోని తన క్యాంపు కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహించారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన ప్రజల అర్జీలను మంత్రి స్వయంగా స్వీకరించి, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సమస్యలను జాప్యం లేకుండా పరిష్కరించాలని ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రభుత్వం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటుందని మంత్రి తెలిపారు.

# నేడు ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలు.



పల్లె వెలుగు నంద్యాల రూరల్. పాఠశాల విద్యాశాఖ, నంద్యాల జిల్లా ఆధ్వర్యంలో ఉపాధ్యాయ దినోత్సవ వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించనున్నారు. ఉపాధ్యాయుల సేవలను స్మరించుకుంటూ నిర్వహించే ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్, జిల్లా ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు హాజరుకానున్నారు.

నంద్యాల కలెక్టరేట్‌లోని పి.జి.ఆర్.ఎస్. హాల్‌లో శనివారం ఉదయం 10 గంటలకు వేడుకలు ప్రారంభం కానున్నాయి. ఈ సందర్భంగా ఉత్తమ సేవలందించిన ఉపాధ్యాయులను సత్కరించడంతో పాటు విద్యాభివృద్ధిలో ఉపాధ్యాయుల పాత్ర, బాధ్యతలపై కార్యక్రమంలో ప్రసంగాలు ఉండనున్నాయి.

జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ వేడుకలకు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా విద్యాశాఖాధికారి పి. జనార్దన్ రెడ్డి కోరారు.ఏ

## జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ కు,

### జన్మదిన శుభాకాంక్షలు,,,,

ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 4 కర్నూలు జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షుడు,



ఎమ్మిగనూరు నియోజకవర్గంలో బలమైన నాయకుడిగా ఎదుగుతున్న శేఖరన్న కి పుట్టినరోజు సందర్భంగా శుభాకాంక్షల వెల్లువ కొనసాగుతోంది. ఈ క్రమంలో ఈ రోజు ఉదయం జ్యోతి జాతీయ తెలుగు దినపత్రిక కర్నూలు జిల్లా బ్యూరో శేఖర్ ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి పండ్లు అందజేసి హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా బ్యూరో శేఖర్ మాట్లాడుతూ.. శేఖరన్న పై ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే శ్రీ బీవీ జయ నాగేశ్వర రెడ్డి ఆశీస్సులు, అండదండలు ఎల్లప్పుడూ మెండుగా ఉన్నాయని, ఆయన ఆశీస్సులతోనే శేఖరన్న నియోజకవర్గంలో, జిల్లాలో ప్రజా సేవలో దూసుకెళ్తున్నారని కొనియాడారు. ఎమ్మెల్యే జయ నాగేశ్వర రెడ్డి నాయకత్వంలో, ఆయన సూచనల మేరకు నియోజకవర్గ అభివృద్ధికి, పార్టీ బలోపేతానికి శేఖరన్న అహర్నిశలు కృషి చేస్తున్నారని తెలిపారు. ఎమ్మెల్యే కి అత్యంత నమ్మకమైన, ఆప్తుడిగా ఉంటూ పార్టీ కార్యక్రమాలను విజయవంతంగా ముందుకు తీసుకెళ్తున్నారని ప్రశంసించారు. ఎమ్మెల్యే ఆశయాలకు అనుగుణంగా ప్రజల్లో ఉంటూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్న తీరు అభినందనీయమన్నారు. ఎమ్మిగనూరు ఎమ్మెల్యే శ్రీ బీవీ జయ నాగేశ్వర రెడ్డి ఆశీస్సులు, జిల్లా నాయకత్వం సహకారంతో శేఖరన్న గారు భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి, మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని బ్యూరో శేఖర్ తెలిపారు. శేఖరన్న నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని, భగవంతుడు ఆయనకు మరింత శక్తిని ప్రసాదించాలని ఆకాంక్షించారు.


## టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ కి జన్మదిన శుభాకాంక్షలు,



ఎమ్మిగనూరు పల్లె వెలుగు సెప్టెంబర్ 4 ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు నియోజకవర్గంలో ప్రజలకు సేవ చేస్తూ నేను ఉన్నానని భరోసా ఇస్తున్న ఏకైక నాయకుడు ఎమ్మిగనూరు పత్రిక విలేకరులకు అండగా ఉంటూ ఏ ఆపద వచ్చినా ఆదుకునే ఏకైక నాయకుడు కర్నూలు జిల్లా టిడిపి ఉపాధ్యక్షులు భాస్కర్ల చంద్రశేఖర్ కి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న

ఎమ్మిగనూరు పల్లె వెలుగు తరపున,,,


# జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత లక్ష్మణ్ నాయక్

నంద్యాల ప్రతినిధి. సెప్టెంబర్ 04 . (పల్లె వెలుగు



):గతంలో పనిచేసిన క్రైప, బేతంచర్ల, రాయమాల్పురం పాఠశాలలో దాదాపు 30 మంది విద్యార్తులను నవోదయ పాఠశాలలో చేర్పించారు.నంద్యాల ఎంపీపీ మరియు ఎంపిడిఓ సహకారంతో మండల పరిషత్ నిధులు తొమ్మిది లక్షలు ద్వారా రాయమాల్పురం పాఠశాలకు కిచెన్ రూమ్, వరండా నిర్మించి పాఠశాలను సుందరంగా తీర్చిదిద్దడం జరిగినది.రాయమాల్పురం గ్రామ పెద్దలు,పూర్వ విద్యార్థులు,దాతల సహకారంతో రెండు లక్షలు మరియు స్వయంగా 20000 పాఠశాలకు ఖర్చు చేయడం జరిగినది.పాఠశాల మ్యాగజైన్ ముద్రించి పాఠశాల సౌకర్యాలు, ఆంగ్ల మీడియం పై డోర్ టు డోర్ ప్రచారం చేసి గత ఏడాది కంటే ఈ సంవత్సరం 31 మంది (మొత్తం 80) విద్యార్తులను ఎక్కువగా నమోదు చేయడం జరిగినది.లీప్,దీక్ష,ప్రశస్త, ఐగాట్ తదితర యాప్ లలో సకాలంలో అప్లోడ్ చేయడం జరిగినది.2012 న రెడ్ క్రాస్ సొసైటీ వారు ప్రపంచ రక్తదాన దినోత్సవం సందర్భంగా 10 సార్లు రక్తదానం చేసినందుకు లక్ష్మణ్ నాయక్ కు షీల్డ్ ప్రశంసా పత్రం రిటైర్డ్ డీజీపీ డా.నాయక్ రామకృష్ణ విద్యాసంస్థల అధినేత డా.రామకృష్ణా రెడ్డి ప్రముఖ వైద్యులు శ్రీనివాస్ నాయక్ చేతుల మీదుగా అందుకోవడం జరిగినది.నెహ్రూ యువ కేంద్రం కర్నూలు వారి సౌజన్యంతో కృషి యువజన సంఘం మహానంది ఫారం లో 2009 న స్థాపించడం జరిగినది దానికి గౌరవ సలహాదారులుగా ఉంటూ పలు రక్తదానం చేస్తూ చేయిస్తూ సాంఘిక, సామాజిక, ఆర్థిక అంశాల్లో తమవంతు పాత్ర పోషించడం జరిగినది.మహానంది ఫారం లో మారెమ్మ తల్లి దేవస్థానము దాతల ద్వారా కట్టించడం జరిగినది.ఈ గుడి మహానంది గాజులపల్లి మెయిన్ రోడ్డులో ఉంది.2009 లో కె.బొల్లవరం పాఠశాలలో 3వ తరగతి చదివే నీరుపేద బదిరుని కుమార్తె చిన్నారి మధుమతి గొంతులో కనతి తో బాధపడుతుండగా నంద్యాల మధుమని ఆసుపత్రి డా.మధుసూదన రావు తో మాట్లాడి ఉచితంగా శస్త్రచికిత్స చేపించడం జరిగినది.2019 లో జిల్లా ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ సంఘం వారు సేవలను గుర్తించి అంబేద్కర్ సేవరత్న అవార్డు ఇవ్వడం జరిగినది.2010 లో వెంగళరెడ్డి పేట గ్రామానికి చెందిన 4 సంవత్సరాల బుడతడు మహేష్ ఏకధాటిగా 6 గంటలు నీటిలో ఈత కొట్టి రికార్డు కొట్టాడు ప్రతిభను గుర్తించి అప్పటి కలెక్టర్ రామ్ శంకర్ నాయక్ తో ప్రశంశలు కురిపించారు చిన్నారికి ఉచిత విద్యను అందింపజేశారు.గాజులపల్లి మెట్ట పాఠశాలలో పనిచేయడం జరిగినది.జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు ప్రకటించినందుకు కలెక్టర్, డిఇఓ కి కృతజ్ఞతలు తెలుపుచున్నాను. పలువురు ఉపాధ్యాయులు అభినందించారు.

# ఆర్ ఏ ఆర్ ఎస్ లో తాత్కాలిక కలెక్టరేట్‌ను తరలించాలి..
# నూనెపల్లె మార్కెట్ యార్డు స్థల కేటాయింపును రద్దు చేయాలి.

**● కలెక్టరేట్ తరలింపు, మార్కెట్ యార్డు స్థల కేటాయింపు రద్దుకై ప్రజా ఉద్యమం ఉధృతం. ● గిరినాథ్ సెంటర్‌లో రెండో విడత పోస్టుకార్డు ఉద్యమం. ● ప్రజా సమస్యలపై పోస్టుకార్డు ఉద్యమానికి ప్రజల మద్దతు.**






పల్లె వెలుగు నంద్యాల రూరల్.నంద్యాల ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం లో ఏర్పాటు చేసిన తాత్కాలిక కలెక్టరేట్ కార్యాలయాన్ని తక్షణమే తరలించాలని, నూనెపల్లె మార్కెట్ యార్డులో తెలుగుదేశం పార్టీ కార్యాలయం కోసం కేటాయించిన రెండు ఎకరాల స్థలాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ అఖిలపక్ష ఐక్యవేదిక ఆధ్వర్యంలో చేపట్టిన పోస్టుకార్డు ఉద్యమానికి ప్రజల నుంచి విశేష స్పందన లభిస్తోంది.

ఈ రెండు ప్రధాన ప్రజా సమస్యలపై ప్రజల మద్దతును కూడగట్టేందుకు అఖిలపక్ష ఐక్యవేదిక సెప్టెంబర్ 2న సాయిబాబా నగర్‌లో పోస్టుకార్డు ఉద్యమాన్ని ప్రారంభించింది. ఇందులో భాగంగా శుక్రవారం సెప్టెంబర్ 4న నంద్యాలలోని గిరినాథ్ సెంటర్‌లో రెండో విడత కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా అఖిలపక్ష ఐక్యవేదిక నాయకులు ప్రజలకు రెండు సమస్యలపై అవగాహన కల్పించారు. అనంతరం ప్రజలు స్వయంగా పోస్టుకార్డులపై తమ అభిప్రాయాలను, సమస్యల పరిష్కారం కోసం తమ డిమాండ్లను రాసి, వాటిని ప్రభుత్వానికి చేరేలా పోస్టుబాక్సుల్లో వేశారు.

ఆర్ ఏ ఆర్ ఎస్ వంటి చారిత్రక వ్యవసాయ పరిశోధనా సంస్థ ప్రాంగణంలో తాత్కాలిక కలెక్టరేట్ ఏర్పాటు చేయడం వల్ల వ్యవసాయ పరిశోధన కార్యకలాపాలకు ఇబ్బందులు కలుగుతున్నాయని, వెంటనే కలెక్టరేట్‌ను అక్కడి నుంచి తరలించాలని నాయకులు డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రజా అవసరాల కోసం ఉద్దేశించిన నూనెపల్లె మార్కెట్ యార్డులో రాజకీయ పార్టీ కార్యాలయం కోసం రెండు ఎకరాల స్థలం కేటాయించడాన్ని పునఃపరిశీలించి, ఆ కేటాయింపును రద్దు చేయాలని కోరారు.

అఖిలపక్ష ఐక్యవేదిక అధ్యక్షులు ఏర్వ రామచంద్రారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక కో-కన్వీనర్లు జానయ్య, మహేశ్వర్ రెడ్డి, అడ్వకేట్ శంకరయ్య, విద్యార్థి నాయకులు రాంబాబు, ప్రొఫెసర్ శివరామిరెడ్డి, ఏజస్, బొజ్జా దశరథ రామిరెడ్డి, పట్నం రాముడు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై ప్రజల అభిప్రాయాన్ని నేరుగా ప్రభుత్వానికి తెలియజేయడమే పోస్టుకార్డు ఉద్యమం ప్రధాన లక్ష్యమని నాయకులు తెలిపారు. ప్రజలంతా ఈ ఉద్యమంలో భాగస్వాములై, ప్రభుత్వంపై ప్రజా ఒత్తిడి పెంచి రెండు సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ప్రజా అభిప్రాయాన్ని నేరుగా ప్రభుత్వానికి తెలియజేద్దాం!
ప్రభుత్వంపై ప్రజా ఒత్తిడి పెంచుదాం!
ప్రతి ఒక్కరూ పోస్టుకార్డు ఉద్యమంలో భాగస్వాములు అవుదాం!
అఖిలపక్ష ఐక్యవేదిక, నంద్యాల

# జర్నలిస్టులకు వెల్ఫేర్ ఫండ్ రూ. 50 కోట్లు కేటాయించాలి -ఏపీడబ్ల్యూజేఎఫ్

## నంద్యాల జిల్లా ప్రథమ మహాసభను జయప్రదం చేయండి - ఏపీడబ్ల్యూజేఎఫ్

పల్లెవెలుగు బేతంచెర్ల, సెప్టెంబర్ 04:--



జర్నలిస్టులకు రూ. 50 కోట్ల వెల్ఫేర్ ఫండ్ కేటాయించాలని ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా కన్వీనర్ మద్దయ్య యాదవ్ డిమాండ్ చేశారు.

శుక్రవారం బేతంచెర్లలో ఏపీడబ్ల్యూజేఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ఈ నెల 20వ తేదీన నంద్యాలలోని రామకృష్ణ డిగ్రీ కళాశాలలోని వివేకానంద ఆడిటోరియంలో నంద్యాల జిల్లా ప్రథమ మహాసభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ మహాసభకు జిల్లాకు చెందిన మంత్రులు, ఎమ్మెల్యేలు, వివిధ పార్టీల జిల్లా అధ్యక్షులు, ఏపీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు వెంకట్రావు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంజనేయులు, రాయలసీమ ఇంచార్జ్ జయరాజ్ ముఖ్య అతిథులుగా హాజరుకానున్నట్లు తెలిపారు. జిల్లాలోని జర్నలిస్టులందరూ హాజరై సభను జయప్రదం చేయాలని కోరారు.జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, సంక్షేమం, వృత్తి భద్రత కోసం యూనియన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, జర్నలిస్టులు ఐక్యంగా ఉండి సంఘాన్ని బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

ఇళ్ల స్థలాలు కేటాయింపు, చిన్న పత్రికల జర్నలిస్టుల సంక్షేమానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు, వెటరన్ జర్నలిస్టులకు పెన్షన్ సౌకర్యం, రైల్వే పాసుల పునరుద్ధరణ వంటి డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు.అనంతరం మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.గౌరవ అధ్యక్షులు ఇ. వెంకటేశ్వర గౌడ్,అధ్యక్షులువై. నాగ మధు, ఉపాధ్యక్షులు పి. నాగరాజు ప్రధాన కార్యదర్శి జి. వేణుగోపాల్,సహాయ కార్యదర్శి కె. సుబ్బరాయుడు కోశాధికారి పి. మదన భూపాల్ నాయుడుఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏపీడబ్ల్యూజేఎఫ్ బనగానపల్లె నియోజకవర్గ ఉపాధ్యక్షులు రామచంద్రారెడ్డి, నరసింహారెడ్డి, నాయకులు వి.సుబ్బారాయుడు, దస్తగిరి, పి.రామమోహన్, మధు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల నుంచి మా ప్రభుత్వానికి

# వంద మార్కులు

### కర్నూలు అభివృద్ధిపై ప్రజల్లో సంతృప్తి ఉంది: మంత్రి టీజీ భరత్



**పల్లె వెలుగు కర్నూలు బ్యూరో**

మా ప్రభుత్వ పాలన, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంపై ప్రజలు పూర్తి సంతృప్తితో ఉన్నారని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం, ఆహార శుద్ధి శాఖ మంత్రి టీజీ భరత్ తెలిపారు. కర్నూలు నగరంలో 10వ వార్డులో రెండేళ్ల నమ్మకం.. అభివృద్ధి, సంక్షేమం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలను నేరుగా కలిసి ప్రభుత్వ పనితీరుపై ఫీడ్‌బ్యాక్ తీసుకున్నామని, ప్రతి ఒక్కరూ ప్రభుత్వ పనితీరుకు 100 మార్కులు ఇచ్చారని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ప్రభుత్వం ముందుకు సాగుతోందని ప్రజలు అభినందిస్తున్నారని మంత్రి తెలిపారు. అర్హత ఉన్న కొత్త లబ్ధిదారులకు త్వరలోనే పెన్షన్ల కోసం దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించనున్నట్లు చెప్పారు. అర్హులైన ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు.

కర్నూలు నగరంలో డ్రైనేజీ, విద్యుత్, రోడ్లు తదితర సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత





ఇస్తూ అనేక అభివృద్ధి పనులు చేపడుతున్నామని మంత్రి పేర్కొన్నారు. వార్డు, క్లస్టర్, బూత్ స్థాయి నాయకులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు ఇంచార్జి మెహబూబ్ ఖాన్, హజ్ కమిటీ సభ్యులు మన్సూర్ అలీ ఖాన్, తదితరులు పాల్గొన్నారు.

**హైకోర్టు బెంచ్‌పై అడ్వకేట్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు: మంత్రి టీజీ భరత్**

కర్నూలు: కర్నూలులో హైకోర్టు బెంచ్ ఏర్పాటు విషయంలో అడ్వకేట్లు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని రాష్ట్ర మంత్రి టీజీ భరత్ తెలిపారు. ఈ అంశంపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారిని తాను వ్యక్తిగతంగా కలిసి కోరగా, కర్నూలుకు హైకోర్టు బెంచ్ తప్పకుండా వస్తుందని ముఖ్యమంత్రి స్పష్టమైన హామీ ఇచ్చారని చెప్పారు. మంత్రి నారా లోకేష్ గారు కూడా హైకోర్టు బెంచ్ ఏర్పాటుపై స్పష్టత ఇచ్చారని మంత్రి తెలిపారు. హైకోర్టు బెంచ్ ఏర్పాటు అనేది న్యాయపరమైన ప్రక్రియ, విధానాలకు అనుగుణంగా జరగాల్సిన అంశమని పేర్కొన్నారు. అందువల్ల అడ్వకేట్లు తొందరపడి నిర్ణయాలు తీసుకోవాల్సిన అవసరం లేదని, ఆందోళనలు చేయకుండా ఓపికగా ఉండాలని మంత్రి టీజీ భరత్ విజ్ఞప్తి చేశారు. గత ప్రభుత్వ పాలనలో హైకోర్టు విషయంలో ఇచ్చిన హామీ అమలు కాలేదని మంత్రి విమర్శించారు. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తూ ముందుకు సాగుతోందని తెలిపారు. కర్నూలు అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి ప్రాధాన్యత ఇస్తోందని మంత్రి స్పష్టం చేశారు.

**వినాయక చవితి వేడుకల్లో ప్రజలు సహకరించాలి: మంత్రి టీజీ భరత్**

ఈసారి వర్షాలు ఆశించిన స్థాయిలో లేకపోవడంతో కర్నూలులో నీటి లభ్యత తక్కువగా ఉంది. అందువల్ల పెద్ద పెద్ద విగ్రహాలు ఏర్పాటు చేయకుండా, అందరూ కలిసి చిన్న పరిమాణంలో మట్టి విగ్రహాలను ఏర్పాటు చేసుకోవాలని మంత్రి టీజీ భరత్ కోరారు. చిన్న మట్టి విగ్రహాలను నిమజ్జనం చేయడం వల్ల నీటి వినియోగం తక్కువగా ఉండటంతో పాటు, అవసరమైతే ఇంటి వద్దే నిమజ్జనం చేసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. తాగునీటికి ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో ప్రజలందరూ పరిస్థితిని అర్థం చేసుకుని సహకరించాలని మంత్రి విజ్ఞప్తి చేశారు.

## వరుణ దేవుని కటాక్షం కోసం పేట బసవేశ్వర స్వామికి

# 101 బిందెల నీటితో అభిషేకం

హోళగుంద పల్లె వెలుగు సెప్టెంబర్ : 04సకాలంలో వర్షాలు కురిసి, రైతులు సుభిక్షంగా ఉండాలని కోరుతూ మండల కేంద్రంలో శ్రీ పేట బసవేశ్వర స్వామికి గురువారం రాత్రి నుంచి శుక్రవారం వేకువజాము వరకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.





వరుణ దేవుని కటాక్షం కలిగి సమృద్ధిగా వర్షాలు కురవాలనే సంకల్పంతో స్వామివారికి 101 బిందెల నీటితో ప్రత్యేక జలాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముందు పెద్ద బావి వద్ద గంగా మాతకు విశేష పూజలు సమర్పించి, భజన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భక్తులు రాత్రంతా భజనలు చేస్తూ తమ భక్తిని చాటుకున్నారు.

శుక్రవారం వేకువజామున శ్రీ పేట బసవేశ్వర స్వామికి జలాభిషేకం, గంధాభిషేకం, రుద్రాభిషేకం, ఆకుపూజ వంటి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారిని వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు.

ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ లోకక్షేమం కోసం, సకాలంలో వర్షాలు కురవాలని, రైతుల పంటలు సమృద్ధిగా పండాలని, అన్నదాతలు ఆర్థికంగా సుభిక్షంగా ఉండాలని స్వామివారిని ప్రార్థించినట్లు తెలిపారు. రైతుల సంక్షేమం, ప్రజల సుఖశాంతులు, గ్రామాభివృద్ధి కోసం ఈ ప్రత్యేక అభిషేక కార్యక్రమాన్ని నిర్వహించినట్లు పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో సమస్త వీరశైవ బంధు బాంధవులు, భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఇర్రిపాకలో అష్టలక్ష్మి ఆలయ నిర్మాణానికి

## శంకుస్థాపన నిర్వహించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ దంపతులు

### హాజరైన కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ లక్ష్మీదేవి దంపతులు





జగ్గంపేట,సెప్టెంబర్ 4జగ్గంపేట మండలం ఇర్రిపాక శివకేశవుల క్షేత్రంలో అష్టలక్ష్మీ సమేత లక్ష్మీనారాయణుడు ఆలయ నిర్మాణానికి శంకుస్థాపన మహోత్సవం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది.ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు, టిడిపి పోలీట్ బ్యూరో సభ్యులు జ్యోతుల నెహ్రూ, ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల మణెమ్మ దంపతులు పీటలపై కూర్చుని ఈ శంకుస్థాపన మహోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షుడు జ్యోతుల నవీన్, లక్ష్మీదేవి దంపతులు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు.ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ టీటీడీ శ్రీవాణి ట్రస్ట్ ద్వారా 40 లక్షల రూపాయలు అష్టలక్ష్మి గుడికి, అదేవిధంగా రేపు అయోధ్య రామ మందిరం పోలిన రామాలయం నిర్మాణానికి శంకుస్థాపన నిర్వహిస్తున్నామని ఆ రామాలయానికి 40 లక్షలు అందించడం జరిగిందని ఈ రెండు దేవాలయాలను భక్తుల సహకారంతో అత్యంత సుందరంగా నిర్మిస్తామని అన్నారు.ఇర్రిపాక క్షేత్రాన్ని ఆధ్యాత్మిక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని, అష్టలక్ష్మి ఆలయంతో క్షేత్రానికి మరింత విశిష్టత వస్తుందని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, టిడిపి, జనసేన, బిజెపి కూటమి నాయకులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

### నవ్యాంధ్ర నిర్మాణమే లక్ష్యం: ప్రగతి పథంలో దూసుకుపోతున్న కూటమి సర్కార్

అమరావతి,సెప్టెంబర్ 4పనులు ఆగవు.. ప్రగతి ఆగదు' అనే నినాదంతో నవ్యాంధ్ర నిర్మాణమే




ప్రధాన ధ్యేయంగా ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీయే కూటమి ప్రభుత్వం శరవేగంగా అడుగులు వేస్తోంది. అధికారంలోకి వచ్చిన నాటి నుంచే రాష్ట్ర సమగ్రాభివృద్ధిపై దృష్టి సారించిన ప్రభుత్వం, నిలిచిపోయిన కీలక ప్రతిష్టాత్మక ప్రాజెక్టులను వేగవంతం చేస్తూ ప్రగతి పరుగులు తీయిస్తోంది. ఇందులో భాగంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర భవిష్యత్తుకు ఊతమిచ్చే కీలక ప్రాజెక్టులను ప్రారంభించి అభివృద్ధికి నూతన దిశానిర్దేశం చేశారు.రాష్ట్ర రవాణా రంగానికి తలమానికంగా మారనున్న భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం పనులను వేగవంతం చేయడంతో పాటు, రాజధాని అమరావతికి మకుటాయమానమైన సీడ్ యాక్సెస్ రోడ్డును అందుబాటులోకి తీసుకువచ్చారు. మరోవైపు సాగు, తాగునీటి రంగాలకు ప్రాణవాయువైన వెలుగొండ ప్రాజెక్టుతో పాటు కీలకమైన పోలవరం ఎడమ కాలువను వైభవంగా ప్రారంభించారు. ఈ భారీ ప్రాజెక్టుల ప్రారంభం మరియు పురోగతితో రాష్ట్రంలో రవాణా, పారిశ్రామిక, వ్యవసాయ రంగాలు సరికొత్త మైలురాయిని చేరుకోనున్నాయి. రాష్ట్రాన్ని పెట్టుబడుల కేంద్రంగా మార్చడమే కాకుండా, రైతాంగానికి సాగునీరు అందించి రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అగ్రపథాన నిలపాలనే లక్ష్యంతో కూటమి సర్కార్ ముందుకు సాగుతోందని పార్టీ వర్గాలు స్పష్టం చేశాయి.

### తొండవాడలో ఘనంగా శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు



తొండవాడ,సెప్టెంబర్ 4:చంద్రగిరి మండలం తొండవాడ గ్రామంలో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు భక్తిశ్రద్ధలతో, వైభవంగా నిర్వహించారు. ఉదయం నుంచి రాత్రి వరకు నిర్వహించిన వివిధ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాల్లో గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వేడుకలను విజయవంతం చేశారు. వేడుకల్లో భాగంగా ఉదయం 5 గంటలకు సుప్రభాతం నిర్వహించ గా, ఉదయం 7:30 గంటలకు గోపూజ భక్తిశ్రద్ధలతో జరిగింది. అనంతరం ఉదయం 11 గంటలకు శ్రీకృష్ణ కల్యాణోత్సవం ఘనంగా నిర్వహించారు. సాయంత్రం 6:30 గంటలకు ఉత్సవ ఊరేగింపు నిర్వహించడంతో గ్రామంలో ఆధ్యా త్మిక వాతావరణం నెలకొంది. ప్రత్యే కంగా చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో ముస్తాబై అందరినీ ఆకట్టుకున్నారు.కుల, వయస్సు, వర్గ భేదాలకు అతీతంగా చిన్నా, పెద్దా అనే తేడా లేకుండా గ్రామస్థులంతా ఒక్కటై శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో పాల్గొనడం విశేషంగా నిలిచింది. భక్తి, ఆనందం, ఐక్యతను చాటుతూ నిర్వహించిన ఈ వేడుకలు గ్రామంలో పండుగ వాతావరణాన్ని నింపాయి. గ్రామ స్తుల సమిష్టి సహకారంతో శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

### కృష్ణాష్టమి పూజలు చేస్తే ఇంట్లో సిరిసంపదలు!




తిరుపతి, సెప్టెంబరు4 శ్రీకృష్ణ జన్మాష్టమిని సెప్టెంబర్ 4న భక్తిశ్రద్ధలతో జరుపుకోనున్నారు. ఈ రోజున ఇళ్లను శుభ్రం చేసి పూజా మందిరాన్ని అలంకరించి, బాలకృష్ణుడిని ఉయ్యాలలో ఉంచి పూజించడం ఆనవాయితీ. పాలు, పెరుగు, తేనె, నెయ్యి, చక్కెరతో అభిషేకం చేసి, వెన్న, పండ్లు, పాల పదార్థాలను నైవేద్యంగా సమర్పించవచ్చు. తులసి దళంతో పూజ చేయడం కూడా మంచిదని భక్తుల విశ్వాసం. అర్ధరాత్రి కృష్ణుడి జన్మవేళ ప్రత్యేక పూజ, హారతి, భజనలు నిర్వహించి 'ఓం నమో భగవతే వాసుదేవాయ' మంత్రాన్ని జపిస్తారు. ప్రాంతం, కుటుంబ సంప్రదాయాలను బట్టి పూజా విధానాలు మారవచ్చు.

Printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; M Mahesh Babu RNI No: APTEL/2012/46499Phone No :-9849499960,9059696959 Email id: Pallevelugunews9@gmail.com